# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 75 | హైదరాబాద్ | గురువారం 04-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




12లో

అమెరికాకు మాంద్యం ముప్పు

"

మనిషి మనుగడలో ప్రధాన పాత్రను పోషించేది ప్రకృతి... గాలి, నీరు, భూమి ఈ మూడూ ప్రకృతిలో భాగమే.. ఈ మూడూ సమతుల్యంగా.. కాలుష్యం లేకుండా ఉన్నప్పుడే మానవజాతి క్షేమంగా, ఆరోగ్యంగా జీవించగలుగుతుంది.. పూర్వాశ్రమంలో ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఒక దేవతలా ఆరాధించేవారు.. కాపాడుకునే వారు.. కానీ కాలగమనంలో ప్రకృతి నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోంది.. కాలుష్యాన్ని వెదజల్లే కెమికల్ అంటే రసాయన కర్మాగారాలు ఎలాంటి నిబంధనలు పాటించకుండా వేలసంఖ్యలో వెలిశాయి.. ఈ కంపెనీలను పర్యవేక్షించి, గాడిలోపెట్టి, సక్రమంగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మీద వుంటుంది.. ఇది ప్రభుత్వ ఆధీనంలో నడుస్తుంది.. నిష్ణాతులైన ఉద్యోగులు ఇందులో బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉంటారు.. కానీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అవినీతి కాలుష్యంలో మునిగిపోయింది.. దీంతో విపరీత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని పర్యావరణ సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...









## కాలుష్యాన్ని కాపాడుతున్న
# అవినీతి కోట..

- లంచాల ముసుగులో జోగుతున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు..
- ప్రజల ప్రాణాలతో రాక్షస క్రీడ సాగిస్తున్న అధికారులు.
- ఎన్ని విమర్శలు వస్తున్నా పద్ధతి మార్చుకోని దౌర్భాగ్యం..
- ఈ నేలమీద సామాన్యులు జీవించే హక్కును కాలరాస్తున్న దుర్మార్గం..
- పర్యావరణాన్ని చెరబట్టి కాలుష్యాన్ని వ్యాప్తి చేస్తున్న అవినీతి ముష్కరులు..
- గంగలో పోసిన పన్నీరులా మారిపోతున్న పర్యావరణ వేత్తల పోరాటాలు..
- నేలను, నీటిని, గాలిని కూడా కాలుష్య కోరల్లో బంధిస్తున్నా చలించని ప్రభుత్వాలు..

2లో

## నేటి భారతం

- ఒక మనిషి మనసు కాలుష్యమైతే అతనికి నష్టం...
- ఒక కుటుంబం కాలుష్యమైతే ఆ వీధికి నష్టం..
- కానీ ప్రకృతి కాలుష్యం అయితే ఈ ప్రపంచానికే నష్టం..
- ఈ కాలుష్యానికి కారణభూతం అయ్యేవారు క్షమార్హులు కారు..
- ప్రకృతి ప్రకోపానికి బలైపోయిన ఎన్నో ప్రాంతాలు..
- ఎన్నెన్నో దుర్ఘటనలు ప్రతిరోజూ చూస్తూనే ఉన్నాం..
- అయినా మనిషిలో మార్పు మృగ్యమై పోతోంది..
- ప్రకృతి నేర్పే పాఠాలను పెడచెవిన పెడుతూనే ఉన్నాం..
- ఇది వాంఛనీయం కాదు..
- మన కళ్ళముందు కనిపించే ఈ అందమైన లోకం బూడిద కుప్పగా మారకముందే కళ్ళు తెరిచి మేల్కొందాం...
- ప్రకృతిని పరిరక్షించుకుందాం..

– బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్..

## అద్భుతమైన పార్టీ టీడీపీ..

### అలాంటి పార్టీని దెబ్బతీశారు!



11లో

- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- టీడీపీ చాలామందికి అవకాశాలు కల్పించిందన్న రేవంత్ రెడ్డి
- అలాంటి పార్టీ ఈరోజు తెలంగాణలో సమస్య ఎదుర్కొంటోందన్న సీఎం
- ప్రకృతి తప్పకుండా శిక్షిస్తుందన్న రేవంత్ రెడ్డి



11లో

## ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ కు
# కవిత రాజీనామా..
### హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత

- రేవంత్ కు హరీశ్ లొంగిపోయారన్న కవిత
- నాశనం చేయడమే హరీశ్ పని అని మండిపాటు
- కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీస్తున్నారని వ్యాఖ్య
- సంతోష్ రావు వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు వచ్చిందన్న కవిత
- హరీశ్ బబుల్ షూటర్ అని ఎద్దేవా

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో
# తెలంగాణ మంత్రి భేటీ

- పామాయిల్ గెలలకు టన్నుకు రూ.25 వేల మద్దతు ధర డిమాండ్
- ఇందుకోసం పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని సూచన



11లో



11లో

### బీఆర్ఎస్ పార్టీకి కవిత రాజీనామా చేయడంపై స్పందించిన బండి సంజయ్

- కవిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తే ఏమిటని వ్యాఖ్య
- కాళేశ్వరం అవినీతి నుండి దృష్టి మరల్చేందుకు కవిత అంశం వచ్చిందన్న సంజయ్
- ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్న

## జీఎస్టీ కౌన్సిల్ కీలక భేటీ.. ఏవి చౌక? ఏవి ప్రియం?

- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 56వ జీఎస్టీ కౌన్సిల్ భేటీ
- పండగ సీజన్ ముందు వినియోగదారులకు 'దీపావళి గిఫ్ట్' ఇచ్చే యోచన
- నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల సరళమైన విధానంపై ప్రధానంగా చర్చ
- కార్లు, హోటళ్లు, నిత్యావసరాలు సహా పలు వస్తువుల ధరలు తగ్గే అవకాశం
- లగ్జరీ ఈవీలు, బొగ్గు, ఖరీదైన దుస్తులపై పెరగనున్న పన్ను భారం
- పొగాకు, లగ్జరీ కార్లపై 40 శాతం 'సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన



11లో

భారత శక్తి

# సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు ఎగుమతి రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత వస్త్రాలు, రసాయనాలు, ఆభరణాలు, ఆక్వా రంగాలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చాయి. అయినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సుంకాలపై బహిరంగంగా స్పందించకుండా, నిశ్శబ్దంగా వ్యూహాత్మక చర్చలకు పరిమితమయ్యారు. మోదీ కాళ్లబేరానికి వస్తాడని భావించిన ట్రంప్‌కు భంగపాటే ఎదురైంది. ఇది భారత దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గుర్తు చేసింది. భారత్ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీంతో సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్ ఇవ్వబోతోంది.అగ్రరాజ్యానికి కోపం వస్తే చాలు ఒకప్పుడు ఇండియా ఇబ్బంది పడేది. అగ్రరాజ్యం ఇబ్బంది పడకుండా నడుచుకునేది. తన ఇబ్బంది పడినప్పటికీ అగ్రరాజ్యానికి ఏమీ కాకుండా చూసుకునేది. శ్వేత దేశం నుంచి అధ్యక్షుడు లేదా ఆ స్థాయి వ్యక్తులు వస్తే ఇండియాలో ఒక రకమైన వాతావరణం నెలకొనేది. అధ్యక్షుడి సేవలో తరించేందుకు మన దేశ వ్యవస్థలు పోటీపడేవి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి.. ఇతర మంత్రులు వంగి వంగి సలాం చేసేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అగ్రరాజ్యం అంటే సులభంగా తీసుకునే స్థాయికి భారత్ వచ్చేసింది.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయిన తర్వాత అగ్రరాజ్యం విధివిధానాలలో పూర్తిగా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వాణిజ్యం విషయంలో ట్రంప్ అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారత్ అంటే చాలు మండిపడుతున్నారు. టారిఫ్ ల శాతాన్ని పెంచుకుంటూ పోతున్నారు. మొదట్లో అమెరికా తీసుకుంటున్న నిర్ణయం వల్ల మనదేశంలో ఇబ్బందికరమైన వాతావరణం తలెత్తింది. అగ్రరాజ్యం విధిస్తున్న షరతులను భారత్ ఎలా తట్టుకుంటుంది అనే అనుమానం అందరిలోనూ మొదలైంది. అయినప్పటికీ భారత్ 7.8% వృద్ధిరేటును నమోదు చేయడం విశేషం. ఇదే విషయాన్ని సగర్వంగా భారత ప్రధాని ప్రపంచ వేదికల ముందు చెప్పడం గమనార్హం.. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో భారత ప్రధాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాశంగా మారిపోయాయి. గ్లోబల్ పరంగా చూసుకుంటే ఒక రకమైన వాతావరణం ఉంది. కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఉత్పత్తి కూడా పడిపోయింది. నిరుద్యోగం తారస్థాయికి చేరుకుంది. ఇలాంటి స్థితిలో భారత్ సూపర్ వృద్ధిరేటును నమోదు చేయడం గొప్ప విషయమని భారత ప్రధాని పేర్కొన్నారు. కొంతమంది విచ్ఛిన్నకారులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినప్పటికీ భారత్ స్థిరంగా నిలబడిందని ప్రధానమంత్రి కొనియాడారు.మేక్ ఇన్ ఇండియాలో భాగంగా మైక్రో ప్రాసెసర్ చిప్ లను తయారుచేసి భారతదేశం ప్రపంచ దేశాలకు షాక్ ఇచ్చింది. భారతదేశం విక్రం 32 బిట్ ప్రాసెసర్, 4 చిప్స్ తయారు చేసింది. ఇది తొలి మైక్రో ప్రాసెసర్ చిప్.. దీనిని ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ డెవలప్ చేసింది.. వాహక నౌకల్లో.. కఠినమైన పరిస్థితుల్లో పనిచేసే విధంగా దీనిని రూపొందించారు. సెమీ కండక్టర్ ఎకో సిస్టం ను ఇది పెంపొందిస్తుంది.. అయితే దీనిని కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలోనే భారత్ రూపొందించడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఇక మన దేశంలో ఐదు సెమీ కండక్టర్ల నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతోంది. దీనివల్ల టెక్నాలజీ మీద భారత్ మరింత గ్రిప్ సాధించనుంది. అగ్రరాజ్యం షరతులు విధించినప్పటికీ.. భారత్ ఏ మాత్రం భయపడలేదు. అంతే కాదు తన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునే మార్గాలను సుగమం చేసుకుంది. అందువల్లే మోడీలో ఈ స్థాయిలో కాన్ఫిడెన్స్ పెరిగింది. అది భారతదేశాన్ని మరింత ఆర్థికంగా శక్తివంతంగా మార్చేందుకు సహకరిస్తోంది.శాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం, భారత్?చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత దెబ్బతిన్న భారత్?చైనా సంబంధాలు, ఇటీవలి కాలంలో స్థిరీకరణ దిశగా సాగుతున్నాయి. ఈ సమావేశంలో మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు పరస్పర విశ్వాసం, ఆర్థిక సహకారం ఆధారంగా సంబంధాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా, రెండు దేశాలు సరిహద్దు వివాదాలపై చర్చలను కొనసాగించడం, విమానాలు పునరుద్ధరించడం, వీసా నిబంధనలను సడలించడం వంటి చర్యలను చేపట్టాయి. ఈ చర్యలు ట్రంప్ సుంకాలకు ప్రతిస్పందనగా భారత వ్యూహాత్మక ఆలోచనను ప్రతిబింబిస్తాయి, ఇది అమెరికాపై ఆధారపడకుండా ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను విస్తరించే దిశగా సాగుతోంది.2020 గల్వాన్ లోయ ఘర్షణలో భారత సైనికులు ప్రదర్శించిన పోరాట పటిమ చైనాకు భారత సైనిక సామర్థ్యాన్ని స్పష్టం చేసింది. గడ్డకట్టే చలిలోనూ భారత సైనికులు చూపిన ధైర్యం, చైనాతో సమాన స్థాయిలో చర్చలు జరిపేందుకు భారత్‌కు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఈ ఘటన తర్వాత, ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదాలపై చర్చలు కొనసాగుతున్నాయి, ఇవి శాంతి, స్థిరత్వాన్ని కాపాడే దిశగా ముందుకు సాగుతున్నాయి. ఈ సందర్భంలో, భారత్ తన సైనిక, ఆర్థిక శక్తిని ఉపయోగించి, చైనాతో సమతుల్య సంబంధాలను నిర్మించే ప్రయత్నంలో ఉంది, అదే సమయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకుంటోంది.భారత్ తలొగ్గకపోవడంతో ట్రంప్ ఇప్పుడు మరో ఎత్తుగడ వేశారు. భారత్?ఇజ్రాయెల్ మధ్య ఆయుధ సాంకేతికత బదిలీని నియంత్రించాలని భావిస్తున్నప్పటికీ, భారత్ ఇప్పటికే ఇజ్రాయెల్ డ్రోన్‌లను ఆపరేషన్ సిందూర్ వంటి కార్యక్రమాల్లో విజయవంతంగా ఉపయోగించింది. ఇది భారత్ యొక్క సాంకేతిక సామర్థ్యాన్ని, ఇజ్రాయెల్‌తో బలమైన భాగస్వామ్యాన్ని సూచిస్తుంది.

# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్

విజయవాడ, సెప్టెంబర్ 3

ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జీఎస్టి




ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జీఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జీఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.

# ఇక అమరావతి పరుగులు

అమరావతి, సెప్టెంబర్ 3,

అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. అలాగే స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేలా ఏపీ సర్కారు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణ పనులపై ప్రధానంగా దృష్టి సారించారు. రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అలాగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఏడు అంశాలకు ఆమోదం లభించింది. అమరావతిలో కీలక ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. అమరావతిలో హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ హెల్త్ సిటీ పరిధిలోనే బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ బయో డిజైన్ ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలు అందిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యులు అయ్యేందుకు ఏడు దేశాల నిపుణులు, సంస్థలు



సిద్ధంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో బయో డిజైన్ ప్రాజెక్టును కూడా స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి తేవాలని ఆదేశించారు.మరోవైపు అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్పోర్ట్స్ సిటీ, ఐకానిక్ బ్రిడ్జి, స్మార్ట్ ఇండస్ట్రీస్, రోప్ వే, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహదపడుతుంది. ఆయా ప్రాజెక్టుల డిజైన్ దగ్గర నుంచి రెవెన్యూ జనరేషన్, నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనుంది.మరోవైపు అమరావతి రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ మీద చంద్రబాబు కీలక సూచనలు చేశారు. డిజైన్లను ఆమోదించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ముందుకొచ్చిన సంస్థలకు భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి.. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చేపట్టాలని స్పష్టం చేశారు.

# జగన్ తప్పు చేస్తున్నారా,,, రైట్ చేస్తున్నారా



విజయవాడ, సెప్టెంబర్ 3,

వైసీపీ చీఫ్ జగన్ తప్పు చేస్తున్నారు. అసెంబ్లీకి గైర్హాజరవుతూ ఆయన తనకు వచ్చే సానుభూతిని కూడా కాదనుకుంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సమాన వయస్కుడు, రాజకీయంలో సహచరుడు అయిన చంద్రబాబు తనకంటే వయసులోనూ, అనుభవంలోనూ చిన్నవాడైన జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు మూడున్నరేళ్ల పాటు శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అవమానాలను భరించారు. జగన్ కాకపోయినా వైసీపీ నేతలు చాలా మంది చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నా ఆయన నవ్వుతూ స్వీకరించారు. అదే ఆయనకు వరంగా మారింది. 2024 శాసనసభ ఎన్నికల్లో ఆయనకు సింపతీ తెచ్చి పెట్టడానికి అసెంబ్లీ సమావేశాల్లో మాటలు పడటం కూడా ఒక కారణమని అంగీకరించాలి. ఒక పొరుగున ఉన్న తెలంగాణలోనూ కేసీఆర్ శాసనసభకు వెళ్లడం లేదు. అక్కడ కూడా తన కంటే వయసులో, అనుభవంలో చిన్నవాడైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటంతో కేసీఆర్ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్నారు. అయితే కేసీఆర్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. కేసీఆర్ రాకపోయినా బలమైన గొంతుకలు వినిపించే నేతలు బీఆర్ఎస్ లో ఉన్నారు. కేసీఆర్ కు దీటుగా మాట్లాడే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టగలరు. కానీ జగన్ కు ఉన్న పది మంది శాసనసభ్యుల్లో అటువంటి వారు లేకపోవడం కొంత ఇబ్బందికరమే. అయినా జగన్ శాసనసభకు వచ్చి అవమానాలు పడినా తర్వాత ఆనందం దక్కుతుందని వైసీపీ నేతలే ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విసిరిన సవాల్ కు ఏ మేరకు స్పందించాలన్నది చూడాలి. చంద్రబాబు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని చంద్రబాబు వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో? ఎవరిది అభివృద్ధో తేల్చుకుందామని అన్నారు. జగన్ శాసనసభకు వచ్చినా ఎద్దేవా చేస్తారు. ఆయన ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తారు. పవన్ కల్యాణ్, లోకేశ్ లు మాత్రమే కాకుండా చంద్రబాబు ప్రాపకం పొందేందుకు, లోకేశ్ నుంచి మన్ననలను పొందేందుకు టీడీపీ నేతలు ఖచ్చితంగా రెచ్చి పోతారు. అది జగన్ కు అడ్వాంజేజీ అవుతుంది. కొద్ది సమయం అవమానాలు పడినా భవిష్యత్ లో రాజకీయంగా లాభం చేకూరుతుంది. కానీ జగన్ తన మొండి పట్టు వీడటం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు వెళ్లనని భీష్మించుకుని కూర్చున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష హోదా నాలుగేళ్లు ఇవ్వను కాక ఇవ్వదు. కానీ జనం దృష్టిలో జగన్ శాసనసభకు గైర్హాజరవుతున్నారన్న పేరు మాత్రం మూటగట్టుకోక తప్పదు. దాని కంటే కొన్ని రోజులు అవమానాలు భరించడానికి జగన్ సిద్ధమయితే అది తమకు లాభిస్తుందని కొందరు వైసీపీ నేతలు చెబుతున్నప్పటికీ జగన్ చుట్టూ ఉన్న కోటరీ మాత్రం పడనివ్వడం లేదని తెలిసింది. జగన్ శాసనసభ కు వెళ్లనంత వరకూ కూటమి పార్టీ నేతలు సవాళ్ల మీద సవాళ్లు విసురుతూనే ఉంటారు. అంది వచ్చే అవకాశాన్ని జగన్ కావాలని కాదనుకుంటన్నట్లే కనిపిస్తుంది.

# మొక్కులు చెల్లించుకున్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్

మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ కొత్తగూడ మండలం లోని ముసలమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు పార్లమెంట్ ఎన్నికల సమయంలో తల్లి దీవెనలు తీసుకొని ప్రచారం చేసానని రెండో సారి గెలిస్తే దర్శించు కొని మొక్కులు సనార్పించు కుంటానని తల్లి దీవెనల వల్లనే పార్లమెంట్ మెంబెర్ గా ఎన్నికయ్యానని తల్లి దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని పాడి పంటలతో ఏజెన్సీ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని తల్లిని మరో సారి కోరుకున్నానని ఎంపీ బలరాం నాయక్ అన్నారు.

తల్లి దీవెనలతో గెలిచిన నేను ఆలయ అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని స్వంత ఖర్చులతో విద్యుత్ మంచి నీటి సరఫరా పనులు చేపిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

==========================

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

– తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..

– కిచెన్ షెడ్ లో వండుతున్న వంటలను పరిశీలించిన ఎమ్మెల్యే.

.– స్టోర్ రూమ్ లో కందిపప్పు, వంట నూనె, ఇతర వంట సామగ్రిని పరిశీలించిన ఎమ్మెల్యే.

.– విద్యార్థుల సమస్యలను ఐటీడీఏ పీవో కు ఫోన్ లైన్లో వివరించిన ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి.

భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గదిని ఎమ్మెల్యే తిరుగుతూ విద్యార్థుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకున్నారు. గత పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని కొత్త ఆర్వో ప్లాంట్ కావాలని, వేడి నీటి కొరకు గ్లీజర్, మూడు నెలల నుండి కాస్మొటిక్ సామాగ్రి ఇవ్వడం లేదని, డిజిటల్ క్లాస్ రూమ్స్ కావాలని, క్రీడా సామాగ్రి, దోమలు రాకుండా కిటికీలకు మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లు కూడా సరిగా తిరగడం లేదని తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విద్యార్థులు తెలిపారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే ఏటూరునాగారం ఐటిడిఏ పీఓకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. సమస్యలను వీలైనంత త్వరగా ఎస్టిమేట్స్ వేసి పనులను ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థుల వసతి గృహాన్ని పక్కనున్న భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట

నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్,పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,మహ్మద్ అఫ్జల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

==============================

# వైజాగ్ చుట్టూ పార్టీల చక్కెర్లు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 3,

సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామాలు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు




రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యానికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్పటికీ విశాఖపై పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది.2019-2024 మధ్య పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కల్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందన అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా.ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన.ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు



విజయవాడ, సెప్టెంబర్ 3,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి

రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ సుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి కూడా ఇటీవల ఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . ఉద్యోగం కూడా వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం: పవన్ కళ్యాణ్ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి తల్లి కూడా స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం, పొలం, ఉద్యోగం అన్నీ వెనక్కి ఇచ్చేస్తానని.. తన కుమార్తెను వెనక్కి తీసుకురాగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తనకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్టీల్ ప్లాంట్ కోసం జలదీక్ష

విశాఖపట్నం

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభు త్వ రంగంలో కొనసాగించాలని కోరుతూ ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ. వై.ఎఫ్, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు ఆధ్వ ర్యంలో జల దీక్ష జరిగింది.విశాఖ ఉక్కుకి సొంతగనుల కేటాయిం చాలని,తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.32 మంది ప్రాణ త్యాగంతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం చేయడాన్ని ఖండించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని హామీ ఇచ్చి ఈరోజు రాష్ట్ర ప్రజల ను మోసం చేసిందని, ఓ పక్క కేంద్ర మంత్రులు పార్లమెంట్లో స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ చేస్తామని చెప్పడం అందులో భాగంగానే 34 ఫర్నిస్ బ్లాక్ లను ప్రైవేట్ చెయ్యడం అలాగే 5000 మంది కార్మికులను తొలగించిందని అన్నారు.కానీ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే అల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగు తుందని ఇప్పటికీ ప్రజలకు బూట కపు మాటలు చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

## ఈ నెల 7 న శ్రీశైలం గుడి మూసివేత, 8న తిరిగి స్వామి దర్శనం ప్రారంభం

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలను ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 1.00 గంట నుంచి ఎనిమిదో తేదీ ఉదయం 5 గంటల వరకు మూసివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా 7 వ తేది న స్వామి స్పర్శ దర్శనం పూర్తిగా నిలుపుదల చేసినట్టు ఆయన తెలిపారు. ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, ఆదిదంపతుల కళ్యాణోత్సవం పూర్తిగా నిలిపివేశారు. ఆరోజున అలంకార దర్శనం మాత్రమే భక్తులందరికీ అవకాశం . సాక్షి గణపతి, హఠ కేశ్వరం, పాల ధార, పంచదార, శిఖ రేశ్వరం, తదితర పరివారా ఆలయ ద్వారాలను కూడా మూసివేస్తారు. సెప్టెంబర్ 8 న ఉదయం ఐదు గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి, ఆలయ శుద్ధి సంప్రోక్షణ జరిపించిన తర్వాత ప్రాతః కాలం పూజలు ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 7:30 గంటల నుంచి శ్రీ స్వామి అమ్మవార్ల కు మంగళ హారతులు జరిపిస్తారు.

# విశాఖలో గల్లీ బాయ్‌గా పవన్



విశాఖపట్టణం, సెప్టెంబర్ 3,

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరంతో ఎంతో అనుబంధం ఉంది. సినీ రంగంలో టర్నింగ్ పాయింట్ కు విశాఖపట్నం. రాజకీయాల్లో మార్గదర్శకం చేసింది కూడా ఇదే నగరం. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు పవన్ కళ్యాణ్. పవన్ కళ్యాణ్ ఎక్కువగా విశాఖ నగరాన్ని ఇష్టపడడానికి అవే కారణాలు. ఇప్పటి సినిమా హీరోల మాదిరిగా పవన్ కళ్యాణ్ 20 ఏళ్లకే సినిమాల్లోకి రాలేదు. అసలు ఆయన సినిమా రంగంలోకి వచ్చే ఛాన్స్ లేదు. కానీ పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరం సినిమాలకు అవకాశం కల్పించింది. అలా సినిమా ఛాన్సుల కోసమే విశాఖ నగరానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు చాలా అనుబంధం ఏర్పడింది. విశాఖ నగరంలో ప్రతి గల్లీ పవన్ కళ్యాణ్ కు తెలుసు. అంత అనుబంధం ఆయనది.సోదరుడు చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్. మరో సోదరుడు నాగబాబు నిర్మాతగా ఉన్నారు. మరోవైపు ఆర్టిస్టుగా కూడా రాణిస్తున్నారు. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ సినిమా ఎంట్రీ ఆలోచన చిరంజీవి భార్యది. అయితే అప్పటికే సిగ్గు, బిడియంతో ఉండేవారు పవన్ కళ్యాణ్. అందుకే యాక్టింగ్ లో శిక్షణ ఇప్పించాలని చిరంజీవి భావించారు. విశాఖ నగరంలో సత్యానంద్ దగ్గర శిక్షణ తీసుకున్న చాలామంది హీరోలు సినిమా రంగంలో రాణించారు. అలా పవన్ కళ్యాణ్ విశాఖ నగరంలో అడుగు పెట్టారు. సంగం-శరత్ థియేటర్ల ప్రాంతంలో అప్పట్లో ఉండేవారు. అలా సత్యానంద్ శిక్షణ లో రాటు తేలిన పవన్ అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యారు. తొలి సినిమాతో మెగాస్టార్ సోదరుడు గా పరిచయమైన పవన్.. తరువాత వెనుదిరిగి చూసుకోలేదు. సినిమాల జయప జయాలతో పని లేకుండా.. తనకంటూ ఒక స్టార్ డం ఏర్పాటు చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో పవర్ స్టార్ గా ఎదిగారు. అయితే తనకు నటుడిగా అవకాశం ఇచ్చింది విశాఖ నగరం అని సగర్వంగా చెబుతుంటారు పవన్.రాజకీయంగా కూడా పవన్ కళ్యాణ్ కు మార్గదర్శకం చేసింది విశాఖ నగరం. 2019 ఎన్నికల్లో తొలిసారిగా బరిలో దిగింది జనసేన పార్టీ. అప్పుడే పవన్ కళ్యాణ్ గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అక్కడ త్రిముఖ పోటీలో రెండో స్థానంలో నిలిచారు. ఓటమి చవిచూసినా నియోజకవర్గ ప్రజలకు పల్లెత్తు మాట అనలేదు. పైగా విశాఖ నగరం పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విశాఖ ప్రజలకు చాలా సార్లు అండగా నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ పర్యటనకు వస్తే వైసిపి ప్రభుత్వం మూడు రోజులపాటు నిర్బంధించింది. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ రాజకీయంగా మరింత రాటుదేలారు. రాజకీయంగా బలమైన ఉనికి చాటుకునే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఉభయగోదావరి జిల్లాల కంటే విశాఖలోనే పవన్ అభిమానులు ఎక్కువ. పవన్ వ్యక్తిత్వాన్ని సమర్థించే వారు ఎక్కువ. అందుకే విశాఖపట్నం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు పవన్ కళ్యాణ్. జనసేన తరఫున ఎక్కువమంది ఎమ్మెల్యేలు అయ్యారు కూడా ఈ జిల్లాల నుంచే. పార్టీ ఎటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టినా విశాఖని ఎంపిక చేసుకుంటారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగాల్లో గుర్తింపు తీసుకొచ్చింది విశాఖ అని సగర్వంగా చెబుతుంటారు. తాజాగా సేనతో సేనాని పేరిట పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు కూడా విశాఖ నగరంలోనే నిర్వహించారు. మొత్తానికైతే పవన్ కళ్యాణ్ విశాఖ తో ఉన్న అనుబంధం ఈనాటిది కాదు. మూడు దశాబ్దాల కిందట నాటిది.

## అవినీతికి అడ్డాగా ఆర్వో కార్యాలయం

### .ఎన్ని సంస్కరణలు చేసిన మారని సబ్ రిజిస్టార్లు. ఆ సబ్ రిజిస్టర్ రూటే సపరేటు.

ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్నెన్ని సంస్కరణలు తెచ్చిన మా తీరింతే అన్న చందంగా సబ్ రిజిస్టర్ లు తయారయ్యాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి రహిత సేవలను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో పనిచేయకపోవడం వలన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతి కేంద్రాలుగా మారి కుళ్ళి కంపు కొడుతున్నాయని హన్మకొండ జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో రాజ్యమేలుతున్న అవినీతిపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి హన్మకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని నివారించడంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయి హన్మకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో హన్మకొండ ,హసన్ పర్తి , కాజీపేట ,ఐనవోలు మండలాల ఉన్నాయి.ఈ మండలాలకు చెందిన ప్రజలు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లు వివాహ రిజిస్ట్రేషన్లు లాంటి ఎన్నో రకాల పనుల కోసం కార్యాలయంకు వచ్చి జెబులు ఖాళీ చేసుకుని వెళున్నారని అంటున్నారు. ఒక్కో పనికి ఒక్కో రేటును నిర్ణయించి ప్రజల వద్ద నుండి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారనీ స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు ఒక్కో పనికి ఒక్కో రేటు హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో అవినీతి తాండవిస్తోంది ఇక్కడ ఒక్కో పనికి ఒక్కో రిటర్న్ నిర్ణయించి కార్యాలయంకు వచ్చిన వారి జేబులు ఖాళీ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి పెళ్లిళ్లు చేసుకున్న కొత్తజంట కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రభుత్వం నామమాత్రపు రేటును నిర్ణయించగా వారి వద్ద నుండి 600 రూపాయలు వసూలు చర్చనీయంశంగా మారింది దీనికి తోడుగా మతైతర వివాహాలు చేసుకున్న వారి వద్ద నుండి 1000 రూపాయల పైన వసూలు చేయడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది ఇక్కడ పనిచేస్తున్న ఓ సబ్ రిజిస్టర్ రోటే సపరేటు అన్న విధంగా ఉండడంతో కార్యాలయంకు వచ్చే ప్రజలు జడుసుకుంటున్నారు అక్రమ రిజిస్ట్రేషన్లు అసెస్మెంట్ రిజిస్ట్రేషన్లలో భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు ఉన్నాయి ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా తన ఇష్టం వచ్చినట్లుగా ఆ సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేయడం వలన ప్రభుత్వ ఆదాయానికి గండికి పడడం మే కాకుండా ప్రజల జేబులు చిల్లులు పడుతున్నాయని అంటున్నారుత

# రికార్డు స్థాయిలో ఏపీకి ఎరువుల కేటాయింపు

**ఏపీకి అదనంగా మరో 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా**

**ఖరీఫ్ లో 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**రబీకి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

అమరావతి : సెప్టెంబర్ 3,

గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రానికి ఎరువుల కేటాయింపు జరుగుతోంది. ప్రస్తుత కేటాయింపులకు అదనంగా 53 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ యూరియా నౌకల ద్వారా కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్టులకు చేరుకుంది.



యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల విషయంలో గత ఏడాది కంటే ఈ ఏడాది గణనీయంగా విక్రయాలు పెరిగాయని వ్యవసాయ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని కేంద్రానికి ఎప్పటికప్పుడు వివరిస్తూ ఉండడంతో రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు జరుపుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని అధికారులు చెప్పారు. కేంద్రం ఇచ్చిన ఎరువులు, యూరియా నిల్వలను మార్క్‌ఫెడ్ సమన్వయంతో రైతులకు సమయానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కాకినాడ పోర్టుకు 17,154 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టుకు 9,200 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్టుకు 26,547 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుంది. ఈ సరఫరాతో పాటు గత 10 రోజుల్లో రాష్ట్రానికి 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా చేరగా..వచ్చే 10 రోజుల్లో అదనంగా 30 వేల మెట్రిక్ టన్నులు రానున్నట్టు వ్యవసాయ శాఖ తెలియచేసింది. దీనికి తోడు దేశీయంగా వివిధ కంపెనీల నుంచి సరఫరా అయ్యే ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎరువుల సమస్య తలెత్తే అవకాశం లేదని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ కు ఇప్పటి వరకూ 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా అయినట్టు వ్యవసాయశాఖ తెలిపింది. అటు వచ్చే రబీ సీజన్ కు కూడా మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల్ని సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించింది.

# పార్టీ దిశగా కవిత అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 3,

కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇక స్వతంత్రంగా రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆ పార్టీ ద్వారా వచ్చిన పదవులన్నింటినీ వదులుకోవాలని డిసైడయ్యారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని అనుకుంటున్నారు. . కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. కవిత పదవీ కాలం 2028 జనవరి నాలుగో తేదీ వరకూ ఉంది. రెండేళ్ల మూడు నెలల వరకూ పదవీ కాలం ఉంది. కవిత రాజీనామా చేస్తే ఉపఎన్నికలు ఖాయంగా జరుగుతాయని అనుకోవచ్చు. 2022లో జరిగిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని బలం ఉండటంతో పోటీకి ఎవరూ నిలబడలేకపోయారు. అంతకు ముందు అదే స్థానానికి 2020లో జరిగిన ఉపఎన్నికల్లో ఏకపక్షంగా గెలిచారు.ఇప్పుడు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేస్తే మండలి చైర్మన్ వెంటనే ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. అంటే ఆ స్థానం ఖాళీ అయిపోతుంది. రెండేళ్లకుపైగా పదవి కాలం ఉన్నందున ఎన్నికల సంఘం ఉపఎన్నిక నిర్వహిస్తుంది. ఆ ఎన్నికలో కవిత పోటీ చేసే అవకాశాలు ఉండకపోవచ్చు. కానీ బీఆర్ఎస్ పార్టీకి అడ్వాంటేజ్ తక్కువగా ఉంటుంది. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీల బలాబలాల్లో పూర్తిగా మార్పు వచ్చింది. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పట్టు కోల్పోయింది. బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు చాలా వరకూ పార్టీలు మారిపోయారు. బీజేపీ కాంగ్రెస్‌లలో చేరిపోయారు.

ఇప్పుడు స్థానిక సంస్థల ఉపఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తన ఓటర్లను కాపాడుకోవడం చాలా కష్టం . అందుకే ఆ పార్టీకి చాలా తక్కువ అవకాశాలు ఉంటాయి. అంటే కవిత రాజీనామా చేస్తే.. ఓ ఎమ్మెల్సీ స్థానం కోల్పోయినట్లు అవుతుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోరాటం జరిగితే.. బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. కవితకు ఎమ్మెల్సీ పదవి పోతుంది. దాని వల్ల బీఆర్ఎస్ కూ ఒరిగేదేమీ ఉండదు. ఇవన్నీ ఆలోచించి కవిత నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

# బీజేపీ ఛీఫ్ కు కేంద్ర మంత్రి బండి స్వాగతం

కరీంనగర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బుధవారం నాడు కరీంనగర్ కు చేరుకున్నారు. అలుగునూర్ లో రాష్ట్ర అధ్యక్షుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు రామచందర్ రావు నివాళులు అర్పించారు. అలుగునూర్ నుంచి సత్యలక్ష్మి గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తరువాత స్థానిక సంస్థల ఎన్నికలపై పోలింగ్ బూత్ అధ్యక్ష కార్యదర్శులతో సమ్మేళనం జరిగింది. తొలిసారి కరీంనగర్ కు వచ్చిన రాష్ట్ర అధ్యక్షునికి బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

# అడ్డంగా దొరికిపోతున్న వైసీపీ సోషల్ మీడియా

విజయవాడ, సెప్టెంబర్ 3,

ఒకప్పుడు వైయస్ జగన్ ను విమర్శించే క్రమంలో నారా లోకేష్ ఆభాసు పాలయ్యేవారు.. వైసిపి సోషల్ మీడియా కూడా లోకేష్ ను ఒక ఆట ఆడుకునేది. చినబాబు అని.. పప్పు అని.. మజ్జిగ తీయగా ఉందని ఇలా రకరకాలుగా విమర్శలు చేసేది. ఇప్పుడు ఆ విమర్శలకు లోకేష్ తావు ఇవ్వడం లేదు. అవకాశం ఇవ్వడం లేదు. అంతేకాదు అవకాశం దొరికితే వదిలిపెట్టడం లేదు. ఐదేళు పూర్తిగా రాటు తేలిపోయాడు నారా లోకేష్. పైగా సామాజిక మాధ్యమాలను విపరీతంగా వినియోగించుకుంటూ వైసీపీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తాజాగా తన ట్విట్టర్ ఖాతాలో ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ వైసీపీ అధినేతను విమర్శించారు టిడిపి యువ నేతతెలుగుదేశం పార్టీ యువ నేత కొత్త రాజకీయాలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రకాలుగా విమర్శలు చేస్తున్నప్పటికీ.. తనకంటూ బలమైన రాజకీయ పునాదిని వేసుకుంటున్నారు. ఎంతమంది ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. అవకాశం కోసం కొత్త వాతావరణాన్ని సృష్టించుకోడానికి వెనుకాడటం లేదు. అందువల్లే నారా లోకేష్ చాలామందికి నచ్చుతున్నాడు. జనం మెచ్చే నాయకుడిగా ఎదుగుతున్నాడు. బహుశా ఇంతటి మార్పు టిడిపి నేతలు కూడా ఊహించి ఉండరు. ఆ మార్పును తన ఒంట పట్టించుకోని సరికొత్త రాజకీయాలు చేస్తున్నారు నారా లోకేష్.పులివెందుల జడ్పిటిసి స్థానాన్ని కోల్పోయిన తర్వాత వైయస్ జగన్ తొలిసారిగా తన సొంత నియోజకవర్గానికి వచ్చారు. ఈ క్రమంలో పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఓటమికి సంబంధించి సమీక్ష కూడా నిర్వహించారు. నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఫలితం వస్తే.. ఎలా అని నేతల మీద మండిపడ్డట్టు తెలుస్తోంది. సతీష్ రెడ్డి, అవినాష్ రెడ్డి.. రవీంద్రనాథ్ రెడ్డి.. ఇంకా కొంతమంది సీనియర్ నాయకులతో జగన్ చాలాసేపు భేటీ అయ్యారు. అయితే జగన్ వచ్చిన తర్వాత ఆయనను కలవడానికి కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ క్రమంలో తనను కలవడానికి కొంతమందికి మాత్రమే జగన్ అవకాశం ఇచ్చారు. వారికి పార్టీ నాయకులు పాస్ లు జారీ చేశారు..పాస్ లు మాత్రమే జగన్ ను కలిశారు.ఇదే విషయాన్ని ఓ పత్రిక ప్రముఖంగా ప్రస్తావించింది. దానిని ప్రముఖంగా పేర్కొంటూ లోకేష్ వ్యంగ్యంగా విమర్శలు చేశారు. ఎమ్మెల్యే ని కలవడానికి పాసులు ఇవ్వడం ఏంటని లోకేష్ మండిపడ్డారు. ఇది ఫ్యాన్ పార్టీ అధినేత స్టైల్ పరిపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.వైసిపి పాసుల వ్యవహారాన్ని ఓవర్గం మీడియా బలంగా ప్రచారం చేయడంతో సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది.. వాస్తవానికి ఎప్పుడు కూడా ఇటువంటి పాసుల వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ నాయకులు ప్రోత్సహించలేదు. ఒకవేళ కార్యకర్తలతో అంతర్గత సమావేశాలు నిర్వహించాలంటే.. ముందుగానే వర్తమానం పంపేవారు. వర్తమానం అందిన కార్యకర్తలతో మాత్రమే నాయకులు మాట్లాడేవారు. అంత తప్ప ఇలా పాసులు ఎన్నడూ ఇవ్వలేదు. దీనినే రాజకీయ విశ్లేషకులు తప్పు పడుతున్నారు.

# నేడు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

నగరం నిద్రపోతున్న వేళ... తొలి కోడి కూతకు ముందే అతడు మేల్కొంటాడు.రవి కిరణాలు ప్రసరించక మునుపే.. ఎముకలు కొరికే చలిలోనూ ప్రపంచాన్ని గుప్పిట పట్టి ఆ సంగతులన్నింటినీ ఇంటింటికీ చేరవేస్తాడు. తానెవరో కూడా కన్పించక... ఇలా వచ్చి, అలా వెళ్లిపోతాడు. పేరుకు




మాత్రమే అతడు పేపర్ బాయ్...కానీ, అతడో సామాజిక సారథి.. వార్తా పత్రికలను పాఠకులకు చేర్చే నిత్య నూతన వారధి. అతనికి కూడా ఒక రోజు వుందోచ్.. ఈరోజు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. మొట్టమొదటి పేపర్ బాయ్ అమెరికాకు చెందిన బార్నీ ఫ్లాహెర్టీ. ఆ రోజుల్లో పేపర్ వెయ్యాలంటే అక్కడి ప్రజలు నామోషీగా భావించేవారు. బార్నీ మాత్రం డిగ్నిటీ ఆఫ్ లేబర్ అన్నట్టు తన పరిస్థితికి తగ్గట్టు తాను పేపర్ బాయ్‌గా చేస్తే తనకు ఖర్చులకు డబ్బులు వస్తాయని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా పేపర్ బాయ్ గా చేరిపోయాడు. 1833 నాటికి అతడి వయస్సు 10 సంవత్సరాలు. ఆయన అప్పట్లో న్యూయార్క్ సన్ పేపర్ వేసేవాడు. తెల్లవారకముందే దిన పత్రిక ఇంటికి చేరవేస్తుండడంతో ఇతర పేపర్ల వినియోగదారులు సైతం బార్నీ వేసే న్యూయార్క్ సన్ పేపర్‌నే కోరుకున్నారు. దీంతో అనతికాలంలోనే ఆ పత్రిక చందాదారులు రెట్టింపయ్యారు. బార్నీ అనంతరం మరికొందరు పేపర్ బాయ్‌గా చేరినా వారందరికీ అతడే ఆదర్శంగా నిలిచారు. బార్నీ సేవలు గుర్తించిన పత్రికా యాజమాన్యం అతడికి మరిన్ని బాధ్యతలు అప్పగించింది. పేపర్ బాయ్‌గా చాలా మంది పాఠకుల హృదయాల్లో స్థానం సంపాదించిన బార్నీ పుట్టినరోజు (సెప్టెంబర్ 4)ను ఆయా పత్రికా సంఘాల నాయకులు పేపర్ బాయ్స్ డే గా ప్రకటించారు. నాటి నుంచి ప్రపంచంలోని అన్ని పత్రికల యాజమాన్యాలు బార్నీ పుట్టిన రోజున పేపర్ బాయ్స్‌డేగా ఫాలో అవుతున్నాయి. ఇదిలా ఉండగా అమెరికాలోని హ్యూస్టన్‌లో టెక్సాస్ ప్రెస్ అసోసియేషన్ 125 వార్సికోత్సవం సందర్భంగా బార్నీ గౌరవార్థం అతడి కాంస్య విగ్రహాన్ని 2005లో ఏర్పాటు చేసింది. కత్తిమీద సాములాంటిదే పేపర్‌బాయ్ పని అంటే.. ఏదో పేపర్లు తీసుకొని ఉదయం ఇళ్ల వద్ద వేసి వెళ్లిపోతారని అనుకుంటారు అంతా. అయితే ఇందులో ఉన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎందరో పాత్రికేయులు రేయింబవళ్లు శ్రమించి సేకరించిన వార్తలను సబ్‌ఎడిటర్లు సరిచేసి ముద్రణ ఆమోదయోగ్యంగా మలుస్తారు. ఆ తర్వాత ముద్రించబడ్డ దిన పత్రికలను పాఠకులకు చేరవేయాల్సిన బాధ్యత పేపర్‌బాయ్‌లదే. తెల్లవారు జామున 3.30 గంటలకు ముందే పేపర్‌బాయ్‌లు నిద్రలేచి సైకిల్‌పై బయలుదేరి పేపర్ కట్టలు వచ్చే పాయింట్లకు చేరుకుంటారు. దినపత్రికలను సర్దుకున్నాక పై అంతస్థులో ఉన్న ఇళ్లకు పేపర్‌ను ఎగర వేసేందుకు తాడుతోనూ, పేపర్‌నే పొట్లంగా మలిచి ఆ కట్టలను సైకిల్‌పై సర్దుకుని బయలు దేరుతారు. తమ ఖాతాదారులకు పత్రికలు వేసుకుంటూ ముందుకు సాగిపోతారు. పేపర్ వేసే క్రమంలో సైకిల్ లేదా ద్విచక్ర వాహనం మరమత్తులకు గురవడం, ఆరోగ్యం బాగలేక నిద్రలేవడం ఆలస్యమైతే ఇక తిట్ల దండకాలే. బిల్లులు సకాలంలో వసూలు చేయకపోతే ఏజెంట్లు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం ఇలా చాలా బాధలే ఉన్నాయి.... ఎందరో మహనీయులు: భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్‌బాయ్‌గా పని చేశారు. తన విద్యార్థి దశలో పుస్తకాల ఖర్చుల కోసం తెల్లవారుజామునే లేచి ఇంటింటా పేపరు వేసేవారు. ఇక ప్రఖ్యాత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ కూడా పేపర్‌బాయ్‌గా పని చేశారు. స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న రోజుల్లో బాలగంగాధర్ తిలక్ సైతం పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్‌బాయ్‌గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మహనీయులు, మహాను బావులు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే.

# గులాబీ ఓటమే లక్ష్యమా...

హైదరాబాద్, సెప్టెంబర్ 4,

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కల్వకుంట్ల కవిత ఎపిసోడ్.. ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీ గీత దాటిందని పేర్కొన్న బీఆర్ఎస్.. ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు సంచలన ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కవిత ఏం చేస్తారనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సస్పెండ్ చేయడంతో.. ఆమె తర్వాతి అడుగులు ఎటు వైపు అనే చర్చ జోరందుకుంది. సొంత పార్టీపై, నేతలపై విమర్శలు గుప్పించిన కవిత.. ఏం సాధించారు.. ఏం సాధించాలని అనుకుంటున్నారు?

బీఆర్ఎస్ పార్టీలో గత కొంతకాలంగా ధిక్కార స్వరం వినిపిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎట్టకేలకు వేటుపడింది. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు, విధానాలు ఎవరు అవలంభించినా.. వారిపై కఠిన చర్యలు తప్పవని గతంలో ఓ సందర్భంలో గులాబీ బాస్ కేసీఆర్ మీడియా ముందే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న కవితపై.. ఇన్ని రోజులుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. ఆమె కేసీఆర్ కుమార్తె కావడం వల్లే.. వదిలేస్తున్నారనే వాదనలు వినిపించాయి. ఇప్పుడు



ఏకంగా హరీష్ రావు, సంతోష్ రావు లాంటి సీనియర్ నేతలు, కేసీఆర్ కుటుంబ సభ్యులపైనా కవిత సంచలన ఆరోపణలు చేయడం సర్వత్రా ఉత్కంఠకు తెరలేపింది. అయితే ఇప్పటికి కూడా కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోసమే తన పోరాటం అంటూ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న వేళ.. కల్వకుంట్ల కవిత తదుపరి నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. ఆమె పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే గత కొంతకాలంగా గులాబీ పార్టీపై విరుచుకుపడుతూ.. సొంతంగా జాగృతి నేతలతో ఆందోళనలు, నిరసనలు, ప్రకటనలు చేస్తున్న కవిత.. పార్టీలో తాను ఇమడలేకపోతున్నానంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే విమర్శలను తీవ్రతరం చేసి.. తాను పార్టీని విడిచిపెట్టడం కాకుండా.. పార్టీయే తనపై వేటు వేసేలా చేసుకున్నారనే చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీ నుంచి బయటికి వెళ్లాలన్న తన ప్రయత్నంలో ఆమె సక్సెస్ అయిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఇప్పుడు కవిత నిర్ణయం ఏంటి అనేది యావత్ తెలంగాణ సమాజం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఆమె కొత్తగా పార్టీ పెడతారా లేక ఇతర పార్టీల్లోకి వెళ్తారా అనే చర్చ జరుగుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్, బీజేపీలపై కవిత గత కొన్నేళ్లుగా తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె వేరే పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలుగా ఉన్న కల్వకుంట్ల కవిత .. సొంతంగా పార్టీ పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నారు. అదే జరిగితే తెలంగాణ గడ్డపై మరో కొత్త పార్టీ అవతరించనుందనే వాదనలు వినిపిస్తున్నాయి.మరోవైపు.. బీఆర్ఎస్‌లో ఉండగానే సొంత పార్టీపై బహిరంగంగానే విమర్శలు గుప్పించిన కవిత.. పార్టీ నుంచి బయటికి వెళ్లిన తర్వాత ఆ డోసు మరింత పెంచే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొదట జగదీష్ రెడ్డి, ఆ తర్వాత హరీష్ రావు, సంతోష్ రావులపై విమర్శలు చేసిన కవిత.. ఆ తర్వాత ఎవరిని టార్గెట్ చేస్తారోననే ఉత్కంఠ నెలకొంది. ఇక పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత ఆమె లక్ష్యం ఏంటి అనే ప్రశ్నలు కూడా వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్‌పై ఇప్పటికే తీవ్ర విమర్శలు చేస్తున్న కవిత.. ఇకపై మరింత ఎక్కువగా ఆ పార్టీని టార్గెట్ చేసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాను అధికారంలోకి రాలేకపోవచ్చు, కానీ తాను టార్గెట్ చేసిన వాళ్లను కూడా అధికారంలోకి రాకుండా చూడాలనే పంతంతో కవిత పని చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెండ్ కావడం ఇప్పుడు ఎవరికి లాభం అనే చర్చ కూడా ప్రస్తుతం తెలంగాణలో జరుగుతోంది. కవిత ఎపిసోడ్ కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేకూరుస్తుందని, విపక్ష ఓటు బ్యాంకు చీలిపోవడం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అంచనా వేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంక్‌ను కవిత ఎంత మేర చీల్చగలరనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. కేసీఆర్ నీడ నుంచి బయటకొచ్చిన కవిత తన ఉనికిని నిలబెట్టుకోవడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

అయితే ఇక మీదట కవిత వేయబోయే ప్రతి అడుగు బీఆర్ఎస్‌ను దెబ్బతీసే దిశగానే ఉంటుందని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరకుండా చేయడమే ఆమె అంతిమ లక్ష్యం కావొచ్చని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే రాజకీయాలు చాలా వేగంగా మారుతుంటాయి.

# తొగుట మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

సిద్ధిపేట

తొగుట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. 30 కి పైగా ఓపి ఉన్నారని రోజు ఆసుపత్రికి పేషంట్ లు తాకిడి బాగా ఉంటుందని మెడికల్ ఆఫీసర్ రాధా కృష్ణ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స తో పాటు ఇంటిలో దోమలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తెలపాలని సూచించారు. ల్యాబ్ కి వెళ్ళి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు, టీ హబ్ కి పంపిన శాంపిల్స్ రిజల్ట్ గూర్చి ఆరా తీశారు. ఫీవర్ తగ్గని వారికి డెంగ్యూ ఇతరత్రా పరీక్షల కోసం టి హబ్ కి పంపిస్తున్నామని పంపిన మరుసటి రోజే రిజల్ట్స్ వస్తాయని ల్యాబ్ టెక్నీషియన్ కలెక్టర్ కి తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మెరుగుపరచాలని ఆయుష్ డాక్టర్ నీ ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ శుభ్రం జిల్లా మొత్తం ఉద్యోగులతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ రోజు మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు.అనంతరం తొగుట మండలంలోనీ తుక్కపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామ పంచాయతీ కావున ఇంటి నిర్మాణాలు దాదాపు స్లాబ్ లెవెల్ కి వచ్చాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు మహమ్మద్ బుజీ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు.

# రేవంత్ మైండ్ గేమ్

హైదరాబాద్, సెప్టెంబర్ 3,

తెలంగాణ కాంగ్రెస్ మాత్రం ఒక విషయంలో రాజకీయ చతరతను చాటింది. వ్యూహాత్మకంగా ఎత్తుగడ వేసింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించడం రెండు పార్టీలను ఇరకాటంలోకి నెట్టడమేనంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు మాత్రమే సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను అప్పగించారన్నది వాస్తవం. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు సీబీఐకి అప్పగించాలని శాసనసభ నిర్ణయించినా ముందుగా ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు కూడా సీబీఐకి



అప్పగించాలని డిసైడ్ అయి శాసనసభలో చర్చ పెట్టి తీర్మానం చేశారు ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణలో ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్. దానిని నేరుగా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలచేత విచారణ చేయించి చర్యలు తీసుకుంటే, ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి సిద్ధమయితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం జరుగుతుంది. బీఆర్ఎస్ కు సానుభూతి పెరుగుతుంది. లక్షా నలభై ఏడు వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినా చుక్క నీరు అందకపోగా, మేడిగడ్డ కూలిపోయిందన్న రాజకీయ విమర్శల వరకూ కాంగ్రెస్ చేయవచ్చు. అదే చర్యలకు దిగితే అది కారు పార్టీకి సానుభూతిగా మారి తమకు రాజకీయంగా ఇబ్బందులు ఎదురవుతాయి. అదేసమయంలో బీజేపీ కోర్టులోకి బంతి నెట్టాలని కూడా కాంగ్రెస్ చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. సీబీఐ విచారణ అంటే అది కేంద్ర ప్రభుత్వం అధినంలో ఉంటుంది. సీబీఐ అంటే కేంద్రం చెప్పినట్లే నడుస్తుందని, దాని జేబు సంస్థ అని కూడా చాలా మంది నమ్ముతారు. అందుకోసమే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్రం కోర్టులోకి నెట్టేశారు. సీబీఐ విచారణ అంటే సుదీర్ఘకాలం సాగుతుంది. ఈ విషయం అనేక కేసుల్లో వెల్లడియింది. ఈ కేసులో సీబీఐ విచారణలో ఆలస్యం జరిగితే అది బీజేపీ పై కూడా విమర్శలు చేయడానికి ఉపయోగపడుతుంది. అందుకోసమే తన చేతికి మట్టి అంటకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే కాంగ్రెస్ చేసే విమర్శలను, సీబీఐ విచారణను జనం నమ్ముతారా? లేదా? అన్నది పక్కన పెడితే హస్తం పార్టీకి జరిగే రాజకీయ నష్టం మాత్రం తక్కువగా ఉండటానికే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. మరొకవైపు బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు కూడా రేవంత్ రెడ్డి ఈ నిర్ణయంతో చెక్ పెట్టినట్లయింది మరొకవైపు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పరిధిలో ఉన్న 7,072 అవినీతి కేసుల విచారణ పలు కోర్టుల్లో పెండింగ్ లో ఉందని కేంద్ర నిఘా కమిషన్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. దీనిలో 379 కేసులు ఇరవై ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉండటం గమనార్హం. విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గతేడాది డిసెంబరు 31 నాటికి 1,506 కేసులు మూడేళ్లలోపు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొంది. ఇది ఎంతగానో ఆందోళన కలిగించే విషయమని కేంద్ర నిఘా కమిషన్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంతో ఈ కేసు కూడా ఏళ్లు పట్టే అవకాశముందని అర్థమవుతుంది. దీంతో కాళేశ్వరం కేసులో మళ్లీ ఎన్నికల వరకూ ఏమీ తేలే అవకాశం మాత్రం లేదనే చెప్పాలి.

కేంద్రం ఒప్పుకుంటేనే

కాశేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపట్టేందుకు సీబీఐకి అవకాశముంటుందా? అన్న ప్రశ్నకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ తన అభిప్రాయాన్నితెలిపారు. కాళేశ్వరం లో పాత్ర ఉన్నది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమేనని, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులను విచారించే అధికారం సీబీఐ కి ఉండదని లక్ష్మీనారాయణ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 నోటిఫికేషన్ ఇచ్చినంత మాత్రాన సీబీఐ విచారణ చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. చి... కేంద్రం కూడా అందుకు ఒప్పుకోవాలని, ఒప్పుకుంటూ కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ జారీ చేస్తేనే సీబీఐ కి అనుమతి వచ్చినట్లుగా భావించాలని లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చే సాధారణ అంగీకారం వల్ల సీబీఐ కేసు విచారణ చేపట్టడం సాధ్యం కాదని, సుగాలి ప్రీతి విషయంలో కూడా అదే జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నోటిఫికేషన్ ఇచ్చినా.. కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు కాబట్టే కేసు నిలిచిపోయిందని లక్ష్మీనారాయణ చెప్పారు.

# ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 3,

భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలో కూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపించుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. సరిగ్గా మూడు రోజుల క్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు. ఆ తర్వాత ఒకసారి అస్వాస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు. రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది. వెంటనే అనుమానం వచ్చి.. రమేష్ మృతదేహం మీద ఉన్న పూలమాలలు మొత్తం తీయించారు. అతని పేరు పెట్టి పిలువగా కనురెప్పలు కదిలించినట్టు కనిపించింది. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకెళ్లిన గంట తర్వాత రమేష్ కళ్ళు తెరిచాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి నుంచి నిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డి తన అంతరంగికులతో చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సంఘటన తర్వాత రాజకీయాభిమానం కూడా ఒక్కోసారి ప్రాణాలు కాపాడుతుందని నిరూపితమైంది. నిరంజన్ రెడ్డి ఆ సమయానికి రాకపోతే.. రమేష్ చాతి మీద ఉన్న పచ్చబొట్టు చూడకపోతే.. అతడు బతికేవాడు కాదు. బతికి ఉండగానే చితిమంటల్లో కాలేవాడు. అందుకే అంటారు భూమి మీద నూకలు ఉంటే స్మశానం వెళ్ళినా సరే తిరిగి వస్తారని.. రమేష్ విషయంలో అదే నిరూపితమైంది. ఎందుకంటే అతడికి భూమ్మీద నూకలు ఉన్నాయి.

# ఎంగిలి బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మయవరకు

హైదరాబాద్, సెప్టెంబర్ 3, (

దసరా నవరాత్రులతో సమానంగా వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధం విడదీయరానిది అని చాటిచెప్పే పండుగ ఇది. శరన్నవరాత్రుల్లో తొమ్మిది రోజులు తొమ్మిది అలంకారాల్లో అమ్మవారిని పూజించినట్టే.. 9 రూపాల్లో బతుకమ్మను పూజిస్తారు. ఏటా మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై... అమావాస్య, పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్టి, సప్తమి, అష్టమి వరకూ 9 రోజులు జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభమైన మర్నాటి నుంచి దసరా నవరాత్రులు మొదలవుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 21 మహాలయ అమావాస్య నుంచి 30 దుర్గాష్టమి వరకూ వరకూ బతుకమ్మ జరుపుకుంటారు



మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ

మహాలయ అమావాస్య నుంచి బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజు పేర్చే పూలు ముందురోజు తీసుకొచ్చి వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు బతుకమ్మ పేర్చుతారు. మొదటి రోజు తమ పూర్వీకులకు అన్నదానం చేసిన తర్వాత బతుకమ్మ పేర్చుతారు..అందుకోసం ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ఈ రోజు బియ్యంతో కలిపి నువ్వులు, బియ్యం పిండి నైవేద్యంగా సమర్పిస్తారు.

రెండో రోజు అటుకుల బతుకమ్మ

దసరా నవరాత్రుల మొదటి రోజు...ఆశ్వయుజ మాసం మొదటి రోజున అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు తంగేడు, గునుగు, బంతిపూలు, చామంతి, గడ్డిపూలతో రెండు లైన్లలో బతుకమ్మను పేరుస్తారు. ఈ రోజు బెల్లం, అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు.

మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ

మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు చామంతి, మందారం, సీతమ్మ జడ, రామబాణం పూలు పేర్చి బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. గౌరమ్మకు పూజలు చేసి అనంతరం దగ్గరున్న నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ రోజు ముద్దపప్పు, పాలు బెల్లంతో కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు

నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ

ఆశ్వయుజ మాసం తదియ రోజు నాన బియ్యం బతుకమ్మను పేర్చుతారు. తంగేడు, గునుగు పూలతో పేర్చి గౌరమ్మను పెట్టి పూజిస్తారు. నానబెట్టిన బియ్యం, పాలు బెల్లం నివేదిస్తారు

ఐదవ రోజు అట్ల బతుకమ్మ

అశ్వయుజ మాసం చవితి రోజు అట్ల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు గౌరమ్మకు గోధుమ అట్లు లేదా బియ్యం పిండితో వేసిన దేసెలు నివేదిస్తారు

ఆరో రోజు అలిగిన బతుకమ్మ

ఆశ్వయుజ మాసం పంచమి రోజు అలిగిన బతుకమ్మను ఆరాధిస్తారు. ఈ రోజు బతుకమ్మ అలుగుతుందని..ఏమీ తినదని అంటారు. అందుకే నైవేద్యం సమర్పించరు.

ఏడో రోజు వేపకాయ బతుకమ్మ

ఆశ్వయుజ శుక్ల షష్టి బతుకమ్మ పండుగ ఏడో రోజు వేపకాయల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్ల ఆకారంలో తయారు చేసి నివేదిస్తారు

ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ

ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం సప్తమి రోజు వెన్నముద్దల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు నువ్వులు, వెన్న, నెయ్యి బెల్లం నివేదిస్తారు

ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ

ఆశ్వయుజ శుక్ల అష్టమి... బతుకమ్మ పండుగలో చివరిరోజు సద్దుల బతుకమ్మ.ఈ రోజు ఊరూవాడా సంబరమే. గౌరమ్మను పూజించి చిన్నా పెద్దా ఆడిపాడి గౌరమ్మను సందడిగా తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు. ఈ రోజు 5 రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.

# ట్విట్టర్ లో మోడీ తర్వాత జూనియరే...

హైదరాబాద్, సెప్టెంబర్ 3, (న

అప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి హైదరాబాద్ వచ్చారు. పార్టీకి సంబంధించిన మీటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ ను కలుసుకున్నారు. ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అప్పట్లో ఈ చర్చ సంచలనం కలిగించింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేస్తారని వార్తలు కూడా వచ్చాయి. కానీ అవి అంతటితోనే ఆగిపోయాయి. అయితే ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా నేషనల్ వైడ్ సెలబ్రిటీ అయిపోయారు. అంతేకాదు నరేంద్ర మోడీ తర్వాత స్థానాన్ని ఆక్రమించారు. ఇటీవల ఓ ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ మీద తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆయన గురించి చర్చ జరిగింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.. ఆ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ గురించి తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. వైసిపి ఈ గొడవ మీద పెట్రోల్ పోసింది. ఫలితంగా కొద్దిరోజులపాటు మీడియాలో చర్చనీయాంశంగా మారింది. జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తకు విపరీతమైన ప్రయారిటీ ఇచ్చాయి. ఎందుకంటే అప్పటికే వార్ సినిమా విడుదలైన నేపథ్యంలో.. నేషనల్ మీడియా ఎక్కువగా ఈ విషయం మీద ఫోకస్ చేసింది. జరిగిన గొడవను పక్కనపెడితే ఈ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ ఒకసారిగా నేషనల్ లెవెల్ లో సెలబ్రిటీ అయిపోయారు. ట్విట్టర్ వేదికగా ఆగస్టు నెలలో మనదేశంలో అత్యధికంగా చర్చించుకున్న ప్రముఖుల జాబితాలో నరేంద్ర మోడీ ఫస్ట్ ప్లేస్ లో నిలిచారు. ఇక జూలైలో మూడో స్థానంలో ఉన్న జూనియర్ ఎన్టీఆర్.. ఆగస్టు నెలలో రెండవ స్థానానికి



వచ్చారు. ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు ఎక్స్ సమాచారాన్ని.. దేశంలో ఉన్న యూజర్ల పోస్టులను లెక్కలోకి తీసుకుంటే ఈ ర్యాంకులు ఇచ్చినట్టు తెలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ తర్వాత తమిళ హీరో విజయ్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. టీమిండియా ఆటగాడు గిల్.. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ.. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. టాలీవుడ్ నటుడు మహేష్ బాబు.. లెజెండరీ క్రికెటర్ ధోని.. తమిళ దిగ్గజ కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా ట్విట్టర్లో నరేంద్ర మోడీ తర్వాత స్థానంలో నిలవడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఓ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్రంగా స్పందించారు.. సామాజిక మాధ్యమాలలో ఒక యుద్ధాన్ని నడిపారు. జూనియర్ ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా వ్యాఖ్యల చేసిన వారిని ఒక ఆట ఆడుకున్నారు. పైగా ఆ సమయంలో వార్ సినిమా కూడా విడుదల కావడంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రెచ్చిపోయారు. అందువల్లే ఆయన ట్విట్టర్లో సెకండ్ స్థానాన్ని దక్కించుకున్నారు.

# వరంగల్ లో గార్మెంట్స్ ప్రొడక్షన్ షురూ

వరంగల్, సెప్టెంబర్2,

వరంగల్లో ఏర్పాటు చేసిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ తన ఉత్పత్తి ప్రారంభించింది. రోజుకు 1.1 మిలియన్ పిల్లల దుస్తులు తయారు చేయగల సామర్థ్యం దీని సొంతం. త్వరలోనే పూర్తి స్థాయి ఉత్పత్తికి చేరుకుంటామని కంపెనీ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ కొత్త మార్కెట్లపై దృష్టి సారించి, రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని భావిస్తోంది. అలానే తెలంగాణలో మరో చోట కిటెక్స్ రెండో ప్లాంట్ ఏర్పాటుకు రెడీగా ఉంది.

వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్టైల్లో పార్క్లో ఏర్పాటు చేసిన కేరళకు చెందిన కిటెక్స్ గార్మెంట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. కిటెక్స్ అప్పారెల్ పార్క్స్ అనే అనుబంధ సంస్థ ఈ యూనిట్‌ను నిర్వహిస్తోంది. తెలంగాణలో రెండు పెద్ద ప్రాజెక్టులను కిటెక్స్ ప్రతిపాదించింది. వీటిల్లో ఇది ఒకటి. ఇక వరంగల్లో ఏర్పాటు చేసిన కిటెక్స్ యూనిట్ రోజుకు 1.1 మిలియన్ రెడీమేడ్ పిల్లల దుస్తులను ఉత్పత్తి చేయగలదు. ఈ యూనిట్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలను దాదాపుగా ప్రారంభించామని మేనేజింగ్ డైరెక్టర్ సాబు ఎం. జాకబ్ తెలిపారు. అలానే రానున్న రెండు మూడు నెలల్లోనే పూర్తిస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంటామని జాకబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త మార్కెట్లపై దృష్టి పెట్టడానికి కిటెక్స్ నయా వ్యూహం రూపొందిస్తోంది. భారతదేశంలో రిటైల్ స్టోర్లను, ఫ్రాంచైజ్ కార్యకలాపాలను ప్రారంభించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త యూనిట్ చాలా ముఖ్యమైన



పాత్ర పోషిస్తుందని జాకబ్ తెలిపారు. గత సంవత్సరం వరకు కిటెక్స్ తన ఉత్పత్తులన్నింటినీ అమెరికాకు ఎగుమతి చేసేది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయా దేశాల మీద సుంకాల మోత మోగిస్తోన్న సంగతి తెలిసిందే. దీని వల్ల కిటెక్స్ కంపెనీ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతులు 92 శాతానికి పడిపోయాయని జాకబ్ తెలిపారు. కిటెక్స్ ఇప్పుడు యూరప్‌లోని వినియోగదారులను ఆకర్షిస్తోంది. యూకే, రష్యా వంటి దేశాలను కూడా కొత్త మార్కెట్లుగా పరిశీలిస్తున్నామని జాకబ్ చెప్పారు. కిటెక్స్ 2024-25 వార్షిక నివేదిక ప్రకారం కంపెనీ.. ప్రస్తుతం రోజుకు 4,32,000 దుస్తులు తయారు చేసే సామర్థ్యం కలిగి ఉంది. అలానే కిటెక్స్ తెలంగాణలో రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ భూమి రిజిస్ట్రేషన్ కోసం కంపెనీ ఎదురు చూస్తోంది. ఈ ప్లాంట్ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో ఉంది. 2023 సెప్టెంబర్‌లో ఇక్కడ భూమి పూజ చేశారు. 250 ఎకరాల భూమికి డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. అయితే త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయిన జాకబ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అలానే సీతారాంపూర్ ప్లాంట్ 2026, డిసెంబర్ నాటికి పూర్తవుతుందని.. ఇది రోజుకు 1.2 మిలియన్ దుస్తులు తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండబోతుందని ఆయన తెలిపారు. కిటెక్స్ తెలంగాణాలో రూ. 3,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇదివరకే ప్రకటించింది. అయితే, వార్షిక నివేదికలో ఈ మొత్తాన్ని రూ. 3,550 కోట్లకు పెంచారు. వరంగల్ జిల్లాలోని శాయంపేట హవేలీలో బీఆర్ఎస్ పాలన కాలంలో అనగా 2017లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దాదాపు రూ. 1,350 కోట్లతో 1,150 ఎకరాల్లో ఈ పార్కు పనులు ప్రారంభం అయ్యాయి. అనంతరం సుమారు 22 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోగా.. వీటిల్లో చిన్న పిల్లల దుస్తుల తయారీకి సంబంధించిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ కూడా ఉంది. ఇది 1,200 కోట్ల రూపాయల వ్యయంతో 187 ఎకరాల్లో పిల్లల దుస్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఉత్పత్తిని కూడా ప్రారంభించింది.

# కవిత "సస్పెండ్" తెరపైకి లిక్కర్ స్కామ్..!!

హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు అధికారిక ప్రకటన రాగానే వెంటనే ఆమెపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి మొదలు పెట్టాయి. నిన్నా మొన్నటి వరకు కవిత విషయంలో ఎటు? తేల్చుకోలేక సంశయంలో పడిన వారంతా ఇప్పుడు ఒక్కొక్కరుగా విమర్శల దాడి మొదలు పెట్టారు. గల్లీ నుంచి స్టేట్ లీడర్లవరకు కవితపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు సైతం కవితకు వ్యతిరేకంగా మాట్లాడటం ఇంట్రెస్టింగ్ గా మారింది. వీడియోలతో ఎటాక్: కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మద్దతుదారులు వర్సెస్ బీఆర్ఎస్ శ్రేణుల మధ్య సోషల్ మీడియాలో డైలాగ్ వార్ నడుస్తోంది. పార్టీకి నష్టం చేస్తున్న వారిని గురించి చెబితే జాగ్రత్త పడాల్సింది పోయి సస్పెండ్ చేస్తున్నారని కవిత మద్దతుదారులు మండిపడుతున్నారు.

# కేసీఆర్.. రూట్ అంతే

హైదరాబాద్, సెప్టెంబర్ 3,

"పార్టీ గీత దాటితే? బహిష్కరణ తప్పదు." ఇదే గత రెండు దశాబ్దాలుగా బీఆర్ఎస్ అనుసరించిన నిబంధన

ఈ పార్టీ, బీఆర్ఎస్‌గా మారకముందే టీఆర్ఎస్‌గా ఉన్నప్పటి నుంచే?క్రమశిక్షణ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు తగ్గలేదు.

గతంలో గాదె ఇన్నయ్య ? నేరుగా బహిష్కరణ.విజయశాంతి ? పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు? వెంటనే వేటు.ఆలె నరేంద్ర ? హైకమాండ్ ఆదేశం ? వెంటనే ఎక్స్‌పెల్.భూపతి రెడ్డి ? బహిష్కరణ.2021లో ఈటల రాజేందర్ ? నేరుగా వేటు.ఈ ఉదాహరణలన్నీ ఒకే సందేశం ఇస్తాయి: "క్రమశిక్షణ అంటే క్రమశిక్షణే. ఎవరికీ మినహాయింపు లేదు." కానీ ఈసారి మాత్రం ఆ నియమంలో మినహాయింపు



కనిపిస్తోంది. ఎందుకంటే? పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో? నేరుగా బహిష్కరణ కాకుండా ? సస్పెన్షన్. ఇదే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తీహార్ జైలు నుంచి బయటకొచ్చాక కవిత కొంతకాలం లో ప్రొఫైల్. కానీ 2025లో ? ఆమె పూర్తిగా పొలిటికల్ రీఎంట్రీ ఇచ్చారు. అదీ ? వరుస షాకులతో. షాక్ 1 ? బహిరంగ లేఖ.పార్టీ ఆవిర్భావ దినోత్సవాలపై నేరుగా విమర్శ. "కేడర్ అసంతృప్తిగా ఉంది'' అంటూ కేసీఆర్‌కే బహిరంగ లేఖ రాయడం. అంతేకాదు? "కేసీఆర్ దేవుడే? కానీ చుట్టూ దెయ్యాలు" అన్న వ్యాఖ్య.షాక్ 2 ? కేటీఆర్‌పై కౌంటర్. కేటీఆర్ "ఇంటర్నల్ మ్యాటర్స్ బయటికి తీసుకురావొద్దు" అన్న వెంటనే? కవిత స్పందన: "వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి. కేవలం ట్వీట్లు సరిపోవు." ఈ వ్యాఖ్య సూటిగా పార్టీ నంబర్ 2ని టార్గెట్ చేసింది.షాక్ 3 ? కాళేశ్వరం విచారణ నోటీసులపై ధర్నా. పార్టీ దూరంగా ఉంటే? కవిత ఇందిరాపార్క్‌లో బహిరంగంగా ధర్నా చేశారు. షాక్ 4 ? కేటీఆర్ ఏసీబీ విచారణ ? కవిత జగిత్యాల పర్యటన. ఒకే రోజు, వేరు వేరు సందేశాలు.ఇది కేడర్‌లో "సింబాలిక్ స్ప్లిట్"గా మారింది. షాక్ 5 ? తీన్మార్ మల్లన్న వివాదం. బీసీ రిజర్వేషన్ల సభలో మల్లన్న చేసిన వ్యాఖ్యలకు నేరుగా వార్నింగ్. మండలి చైర్మన్‌కు లేఖ రాసి చర్యలు కోరడం. పార్టీ అయితే? నిశ్శబ్దం.షాక్ 6 ? రెండు సభలు, ఒకే రోజు. జులై 26: ఉప్పల్‌లో కేటీఆర్ బీఆర్ఎస్ సభ, కొంపల్లిలో కవిత జాగృతి సభ. ఒకేరోజు, రెండు వేదికలు ? కేడర్ అయోమయానికి గురయ్యారు.షాక్ 7 ? బీసీ సాధన దీక్ష. బీఆర్ఎస్‌తో సంబంధం లేకుండా, స్వతంత్రంగా దీక్ష. "జై బీసీ, జై జాగృతి" నినాదాలు.షాక్ 8 ? కాళేశ్వరం బాంబు. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే అవినీతి మరక అంటిందని ఆరోపణ."నా తండ్రిపై సీబీఐ విచారణనా?" అంటూ కవిత సంచలన వ్యాఖ్య.ఈ వరుస షాకులన్నీ ఒకే సందేశం ఇచ్చాయి: కవిత ఇప్పుడు కేవలం పార్టీ నాయకురాలు కాదు.స్వతంత్ర రాజకీయ సెంటర్ ఆఫ్ పవర్. ఇప్పుడు ప్రధాన ప్రశ్న: కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటి?... మూడు మార్గాలు చర్చలో ఉన్నాయి.జాగృతి కార్డు.తెలంగాణ జాగృతి ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు అనుబంధంగానే ఉంది. కానీ ఇప్పుడు అది స్వతంత్ర వేదికగా మారే అవకాశం ఉంది. జాగృతిని పార్టీగా మార్చే ప్రయత్నం?.. లేదా బలమైన ప్రెషర్ గ్రూప్‌గా నిలబెట్టే ప్రయత్నమా?కాంగ్రెస్ దగ్గరితనం. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ నేతలతో ఆమెకు పరోక్షంగా సమన్వయం ఉన్నట్టుగా చర్చలు. కవిత ? కాంగ్రెస్ కలయిక? ఇది రాజకీయంగా షాకింగ్ అయినా? అసాధ్యం కాదు.స్వతంత్ర దారి. ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ల కార్డు తీసుకుని? "జై బీసీ ? జై జాగృతి" అనే నినాదాలతో కొత్త ప్లాట్‌ఫార్మ్. ఇది మైనార్టీ, దళిత, బీసీ ఓటర్లలో కొత్త కలయికకు దారితీయొచ్చు.మొత్తం మీద? 2025 సంవత్సరం బీఆర్ఎస్‌కి కవిత కల్లోలనామ సంవత్సరంగా మారిపోయింది.క్రమశిక్షణలో కఠినమైన పార్టీ? ఈసారి సస్పెన్షన్ వరకు మాత్రమే వెళ్ళడం ? అదే పెద్ద రాజకీయ సందేశం. ఇక అసలు సస్పెన్స్ ఒక్కటే మిగిలింది? "కవిత ఎటు దారి తీస్తుంది?''జాగృతి దారినా?కాంగ్రెస్ దగ్గరితనమా?లేదా? కొత్త పార్టీనా?ఏదైతేనేం? కవిత నిర్ణయం? తెలంగాణ రాజకీయ సమీకరణాలను మార్చే స్థాయిలో ఉండనుంది

# భగ్గుమంటున్న బంగారం

హైదరాబాద్, సెప్టెంబర్ 3,

బాబోయ్ బంగారం భగ్గుమంటోంది. సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎగబాకుతోంది. ఆగస్టు నెల చివరి పది రోజుల్లోనే భారతదేశంలో బంగారం ధర 100 గ్రాములకు రూ. 30,000 కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఇటీవలి నెలల్లో జరిగిన అతిపెద్ద ర్యాలీలలో ఒకటి అని పలువురు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.. వచ్చే సీజన్‌కు ముందు ఎక్కువ మంది బంగారం, వెండిని కొనుగోలు చేస్తారనే అంచనాలు ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి కారణం. అంతేకాదు.. దసరా, దీపావళి వంటి పండుగలు వస్తున్నందున వినియోగదారుల డిమాండ్ పెరగడం వల్ల భారతదేశంలో బంగారం ధరలు చారిత్రాత్మక స్థాయికి పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం అత్యంత ఖరీదైన బంగారం. దీనిని సాధారణంగా పెట్టుబడి ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇకపోతే, 22 క్యారెట్ల బంగారం, 18 క్యారెట్ల బంగారం ప్రధానంగా ఆభరణాల కోసం ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధర లక్షా పదివేల రూపాయల చేరువకు వచ్చేసింది. బంగారం ధర విపరీతంగా పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు.సెప్టెంబర్ మూడవ తేదీ బుధవారం బంగారం ధర సరికొత్త రికార్డును సృష్టించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1,06,100లకు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.97,260లుగా ఉంది. 18 క్యారెట్లతో ఉండే 10గ్రాముల బంగారం ధర రూ. 79,580లు పలుకుతోంది.



ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,250లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.97,410లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,100లుగా ఉంది. అదే 22 క్యారెట్ల ధర రూ.97,260 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,06,100ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.97,260 గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,06,100లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ.97,260 గా ఉంది.


హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.97,260 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.97,260 లుగా ఉంది.ఇక, ఇవాళ్టి వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి కూడా పరుగులు పెడుతోంది. వెండి గ్రాము ధర రూ.136.20లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,36,200లు ధర పలుకుతోంది.

# స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన ధీరుడు దాదాభాయ్ నౌరోజీ

## –భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో నౌరోజీ ఒకరు
## –నేడు ఈ స్వాతంత్ర్య సమరయోధుని జయంతి

(పెండ్యాల రామ్ కుమార్, మంథని)

భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తిన ధీరుడు, స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయ్ నౌరోజీ.దాదాభాయ్ నౌరోజీ మంచి విద్యావేత్త, మేధావి, పత్తి



వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకుడు. ఇతను 1892 నుండి 1895 వరకు పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగాడు. ఇతను అలాంటి గౌరవం పొందిన మొదటి ఆసియా వ్యక్తి. ఈయన ను గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా అని అంటారు. నౌరోజీ భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో ఒకడు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించాడు.1886 నుండి 1887 వరకు, 1893 నుండి 1894 వరకు మరియు 1906 నుండి 1907 వరకు మూడు సందర్భాలలో దాని అధ్యక్షుడిగా పనిచేశాడు.ఇతను రాసిన పుస్తకం పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ కు తరలిస్తున్న నిధుల గురించి మాట్లాడిన మొదటి పుస్తకం. భారతదేశంలో తొలితరం పారిశ్రామికవేత్తయైన జె.ఆర్.డి.టాటా లాంటి వారికి ఆయన మార్గదర్శి.నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, అప్పటి బొంబాయి రాష్ట్రంలోని నవసార (ప్రస్తుతం గుజరాత్) అనే ప్రాంతంలో ఒక పార్సీ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మతపురోహితుడు. ఎల్ఫిన్‌స్టోన్ పాఠశాలలో చదివాడు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల విద్యనభ్యసించాడు. ఆయన 11 సంవత్సరాల వయసులో గుల్బాయిని వివాహం చేసుకున్నారు.తర్వాత తాను చదివిన కళాశాలలోనే గణిత శాస్త్రం, తత్వశాస్త్రం బోధించే ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.విద్యారంగంలో కొనసాగుతూనే వాణిజ్యంలోకి కూడా అడుగుపెట్టాడు. వ్యాపార నిమిత్తం 1855 లో ఇంగ్లండు వెళ్ళిన నౌరోజీ భారతదేశపు స్థితిగతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పాడు. అక్కడ కొంతమంది భాగస్వాములతో కలిసి కామా అండ్ కంపెనీ అనే సంస్థను ప్రారంభించాడు. ఆ కాలంలో బ్రిటన్ లో తొలి భారతీయ కంపెనీ అదే. ఆ కంపెనీ మద్యం, నల్లమందు వ్యాపారం చేస్తుండటంతో కొద్దికాలానికి అందులోనుంచి బయటకు వచ్చాడు. 1859 లో తానే స్వంతంగా దాదాభాయి నౌరోజీ కాటన్ ట్రేడింగ్ కంపెనీని ప్రారంభించాడు. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే లండన్ యూనివర్శిటీ కళాశాలలో గుజరాతీ ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.భారతదేశపు రాజకీయాలు, సంస్కృతి, సాహిత్యం మొదలైన విషయాలు చర్చించేందుకు లండన్ ఇండియన్ సొసైటీని ప్రారంభించాడు. భారతీయులు పడుతున్న కష్టాలు గురించి తెలుసుకునేందుకు ఈస్టిండియా అసోసియేషన్ ఏర్పాటు చేశాడు. ఈ సంఘాల ద్వారా భారతీయులు పడుతున్న కష్టాలను గురించి ఆంగ్లేయులపై ఒత్తిడి తేవాలని అతని ఆలోచన. వివిధ సంఘాలను ఏకం చేసి 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ని ప్రారంభించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. దానికి మూడు సార్లు అధ్యక్షుడిగా పనిచేశాడు.ఒక కుటుంబంలో సమస్య వస్తే పిల్లలు తండ్రి వైపు ఎలా చూస్తారో, భారతదేశానికి సమస్య వస్తే అతని వైపు చూస్తుందని గాంధీ నౌరోజీని ప్రశంసించాడు.1892 లో నౌరోజీ లండన్ వెళ్ళి అక్కడి లిబరల్ పార్టీ తరఫున పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. అలా ఎన్నికైన తొలి భారతీయుడు. పార్లమెంటులో భారతీయుల స్థితిగతులను గురించి వివరిస్తూ, అక్కడి వారికి స్వయంప్రతిపత్తి కలిగించాలని తన గళం వినిపించాడు. బ్రిటన్ భారతదేశం నుంచి సంపదను తరలించుకుపోతూ దేశాన్ని ఎలా దివాలా తీయిస్తుందో ఒక పుస్తకం రాశాడు. ఆ ప్రభావంతో ఆంగ్లేయ ప్రభుత్వం భారత్ లో పరిపాలనా సంస్కరణలు చేపట్టింది. కాంగ్రెస్ లో రెండు వర్గాలుగా ఉన్న అతివాదులు, మితవాదులకు ఇష్టమైన వ్యక్తిగా పేరు పొందాడు. బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలేలకు రాజకీయ గురువు.ఇతను 1917 జూన్ 30 న 91 ఏండ్ల వయసులో బొంబాయిలో మరణించాడు. నౌరోజీకి భారతదేశంలో.. యునైటెడ్ కింగ్‌డమ్ రెండింటిలోనూ మరణానంతరం గుర్తింపు లభించింది. 2014లో బ్రిటిష్ ప్రభుత్వం దాదాభాయ్ నౌరోజీ అవార్డులను ప్రవేశపెట్టింది, దీనిని యూకే–భారతదేశ సంబంధాలకు చేసిన కృషిని గౌరవించటానికి ఏర్పాటు చేసింది.ఇండియా పోస్ట్ 1963,1997, 2017లో ఆయన ఫోటోతో పోస్టల్ స్టాంపులను విడుదల చేసి ఆయనను స్మరించుకుంది.

# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా కల్పించాలి

నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగిందన్నారు.కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మధ్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని,50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రతి పదివేల మందికి ఒక టాయ్ లెట్... సిటీ... పిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 3,

పబ్లిక్ టాయిలెట్లు సరిగా లేక హైదరాబాద్‌లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు 10 వేల మందికి ఒక టాయిలెట్ మాత్రమే అందుబాటులో ఉంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. గతంలో ప్రారంభించిన అనేక టాయిలెట్లు దయనీయ స్థితిలో ఉన్నాయి. చెత్త పేరుకుపోయి, తలుపులు విరిగి, పనిరాకుండా పడి ఉన్నాయి. సులభ్ కాంప్లెక్సుల నిర్వహణపై కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నార్వే, టర్కీ, జపాన్ వంటి దేశాలు టాయిలెట్ల నిర్వహణ ఎందుకు మెరుగ్గా ఉందిపని మీద బయటకు వెళ్లిన సమయంలో కడుపు ఉబ్బి ఇబ్బంది పడ్డారా? కాంక్రీటు జంగల్‌లో మూత్రం పోయడానికి సరైన టాయిలెట్లు లేకపోవడం వల్ల ఇబ్బందికి గురయ్యారా?.. అయితే ఈ సమస్య ఎదుర్కొన్నది మీరొక్కరే కాదు. దేశవ్యాప్తంగా హైదరాబాద్ లాంటి మహానగరాలు, పట్టణాల్లో ఉన్న అనేక మంది ఇలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా భాగ్యనగరంలో 1.2 కోట్ల మందికి 1,385 పనిచేసే టాయిలెట్లు మాత్రమే ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. ఫలితాలు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఫలితం ఎందుకు రావడం లేదు? ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనలో మేటిగా ఉన్న నార్వే, టర్కీ, జపాన్ లాంటి దేశాల నుంచి మనం ఏం నేర్చుకోవాలి అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.హైదరాబాద్‌లో 2025 ఫిబ్రవరి నాటికి 1,386 పబ్లిక్ టాయిలెట్లు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ లెక్కన పది వేల మందికి ఒక టాయిలెట్ ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ అంచనాల ప్రకారం నగరంలో 9000లకు పైగా శౌచాలయాలు ఉండాలి. 2018లో జీహెచ్ఎంసీ 7,500 టాయిలెట్లను నిర్వహించేది. ఇప్పుడు దాదాపు 80 శాతం.. నిర్లక్ష్యం, నిర్వహణ లేకపోవడం వల్ల మరుగున పడ్డాయి.

ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. హైదరాబాద్‌ను బహిరంగ మలవిసర్జన రహితంగా ఇప్పటికే ప్రకటించడం. మరి భాగ్యనగరం ఓపెన్ డెఫికేష్ ఫ్రీగా ఉందా?నార్వేతో పాటు స్వీడన్, డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్.. యురోపియన్ దేశాల్లో టాయిలెట్లను 'పబ్లిక్ డిగ్నిటీ'గా భావిస్తారు. స్వీడన్‌లో ఉన్న టాయిలెట్లు వాటి ప్రత్యేక డిజైన్‌లు, శుభ్రతకు ప్రసిద్ధి. స్టాక్‌హోమ్ వంటి నగరాల్లో సెల్ఫ్‌క్లీన్ పబ్లిక్ టాయిలెట్లు ఉంటాయి. ఒకరు వాడిన తర్వాత.. వాటికవే ఫ్లష్ చేసుకుంటాయి. డిస్‌ఇన్ఫెక్ట్ చేసుకుని.. తర్వాత ఉపయోగించే వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసుకుంటాయి.ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకిలో టాయిలెట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆన్‌లైన్, యాప్స్ ద్వారా తెలుసుకోవచ్చు. రైల్వే స్టేషన్లు, బస్‌స్టాప్ వంటి ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ల్లో టాయిలెట్లను క్లీన్గా మెయింటేన్ చేస్తారు. టర్కీలో స్క్వాట్ స్టైల్ (ఇండియన్ స్టైల్) టాయిలెట్లనే ఉపయోగిస్తారు. పబ్లిక్ ప్రాంతాల్లోనూ ఇలాంటివే ఉంటాయి. వాటిని వెస్ట్రన్ టాయిలెట్లతో మార్చకుండా.. అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఫ్లోర్‌ను వాటంతట అదే క్లీన్ చేసుకునేటట్టు ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందిని ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు శుభ్రత ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక మెయింటెనెన్స్ కోసం 1-2 లిరా (రూ.5-10 ) తీసుకుంటున్నారు. అందుకు తగ్గట్టే మెయింటేనెన్స్ ఉంటోంది. జపాన్‌లో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాల్లో ఉన్న టాయిలెట్లు.. ఇళ్లలో ఎలా ఉంటాయో అలా శుభ్రంగా ఉంచుతారు. వీటిని సరిగా మెయింటేన్ చేయడం అందరి బాధ్యత అని భావిస్తారు.ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నా.. ఫలితాలివ్వడం లేదు. హైదరాబాద్ లిమిట్స్‌లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లలో.. పని చేయకుండా పడి ఉన్న 1370 టాయిలెట్లను పునరుద్ధరించడానికి 2025 జూన్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేసింది జీహెచ్ఎంసీ. దీని ప్రకారం ప్రీ ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్స్, ఆర్‌సీసీ టాయిలెట్లు, ఈ–టాయిలెట్స్, షీ–టాయిలెట్స్, బయో టాయిలెట్స్‌ను అవి ఉన్నచోటునే రీడిజైన్, రీఫర్బిష్ చేస్తారు. బిల్డ్ అండ్ ట్రాన్స్‌ఫర్ మోడ్‌లో ఇలా చేయాలని ఆలోచించాలి. ఈ ప్రతిపాదనలను స్టాండింగ్ కమిటీ అనుమతి కోసం పంపించారు. అయితే జులై నెల చివరలో 525 టాయిలెట్లను పునరుద్ధరిస్తామని అధికారులు చెప్పారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని చాలా టాయిలెట్లు దారుణ పరిస్థితిలో ఉన్నాయి. డోర్లు విరిగిపోవడం, చెత్తతో నిండిపోవడం, నీరు, డ్రైనేజీ సరిగా లేకపోవడం నిరుపయోగంగా పడి ఉన్నాయి. కొన్ని సులభ్ కాంప్లెక్సుల్లో మాత్రమే నిర్వహణ సక్రమంగా ఉంది. పబ్లిక్ టాయిలెట్లు అవసరం రోజురోజుకు పెరుగుతున్నా.. వాటిని సక్రమంగా నిర్వహించడంలో జీహెచ్ఎంసీ ఫెయిల్ అవుతోందనే విమర్శలు వస్తున్నాయి.విదేశాల్లో ఉన్నట్లు.. పట్టణ ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకునే వ్యవస్థ భారత్‌లో ఇప్పటికే ఉంది. గూగుల్ ద్వారా ఈ వివరాలు తెలుసుకోవచ్చు. ఈ మేరకు కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. స్వచ్ఛ భారత్ మిషన్) టాయిలెట్ అంటే సెర్చ్ చేస్తే.. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో చూపిస్తుంది. వీటి నిర్వహణ గురించి కంప్లైంట్ చేయాలంటే జీహెచ్ఎంసీ యాప్, లేదా స్వచ్ఛత యాప్‌లోకి వెళ్లాలి. దీంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఒక యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లో అన్ని రకాల పబ్లిక్ టాయిలెట్ల గురించి వివరాలు ఉండాలని, ఫిర్యాదు చేసే వ్యవస్థకు కూడా ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, వెబ్‌సైట్‌లో సరైన వివరాలు రావడం లేదు. సులభ్, పీఎఫ్‌టీ టాయిలెట్స్, సులభ్ కాంప్లెక్స్ అంటూ ఏ టాయిలెట్ రకం సెలెక్ట్ చేసుకున్నా.. ఒకే రకమైన సమాచారం వస్తోంది. ఇలా.. రూ. వందల కోట్లలో నిధులు ఖర్చు చేస్తున్నా, టెక్నాలజీ అందుబాటులో ఉన్నా హైదరాబాద్ లాంటి నగరాల్లో పబ్లిక్ టాయిలెట్ల పరిస్థితి మెరుగుపడటం లేదు. ప్రభుత్వాలు కేటాయించే నిధులు కాంట్రాక్టర్ల పక్కదారి పట్టించకుండా ఉంటే.. పైన చెప్పుకున్న దేశాల్లోలాగా పబ్లిక్ టాయిలెట్లను శుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చేయగలం.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

ఎల్బీనగర్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):

బాధితుడు రమేష్ కి 2 లక్షల రూపాయల ఎల్ఓసీ అంద జేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో నివాసం ఉండే రమేష్



కీళ్లనొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్ఓసీ చెక్కు మంజూరు అయింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణనాథుడికి పూజలు చేసిన ఉన్నతాధికారులు..

మీర్ పేట్,సెప్టెంబర్ 03 (భారత శక్తి):

ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ గణనాథుని హైదరాబాద్, రాచకొండ సిపీలు సివి.ఆనంద్, సుధీర్ బాబు, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ,రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల



కలెక్టర్లునారాయణరెడ్డి , హరిచందన,మహేశ్వరం జోన్ డిసిపి సునీతా రెడ్డి ,ఏసీపీ జానకి రెడ్డిలు గణనాథుడిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. వీరిని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అధికారులందరూ కలిసి బస్సులో తిరుగుతూ రూట్ మ్యాప్ కు సంబందించిన వివరాలను తెలుసుకొని, బాలాపూర్ వినాయకుడి నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పుష్పల సరస్వతి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఎం పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్..

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 03: ఈనెల 4 వ తేదీ గురువారం నాడు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ వద్ద ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ దిగేందుకు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను పరిశీలించి ఇన్చార్జిలుగా



చూసుకోవాలని ఆర్డీవో కామారెడ్డి, తహసిల్దార్ తాడ్వాయి లకు సూచించారు.

అనంతరం లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు వంతెనను పరిశీలించి ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, వరద వల్ల బ్రిడ్జి కి కలిగిన డామేజ్ ను చూపించేలా బాధ్యతలు చూసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు.

లింగంపేట్ మండలం బుడిగిడా గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి ముఖ్యమంత్రికి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశారు.

అనంతరం కామారెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా అధికారులతో వరదలపై సమీక్ష, ఫోటో ఎగ్జిబిషన్, ఏర్పాట్లను పరిశీలించి ముఖ్యమంత్రి కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలులో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలిహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)సెప్టెంబర్3

భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో నిర్మించే ఇంకుడు గుంతల నిర్మాణ స్థలం, మోడల్ స్కూలులో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.



ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలోని మురుగు కాలువల ద్వారా వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వ కారణంగా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.

బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో ఇటీవల మంజూరై ఉన్న ఇంకుడు గుంతలను నిర్మించనున్న స్థలాన్ని, మోడల్ స్కూల్లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను, పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలో నుండి వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించగా వారి ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పనులను మంజూరు చేయగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇబ్బందికరంగా ఉన్న ముళ్ళ కంపలను తొలగించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మోడల్ స్కూలులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి సామగ్రి వివరాలు, బిల్లులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్షయపాత్ర నుండి వస్తున్న భోజనం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వస్తున్న చిన్నారుల సంఖ్యతో పాటు భోజనం ఎలా ఉంటుందని, సమయానికి వస్తుందా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, డీఈ శిరీష, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి : డీసీపీ ప్రవీణ్ కుమార్..

ఎల్బీనగర్, సెప్టెంబర్ 03(భారత శక్తి):

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహా గణపతి 38వ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రాచకొండ కమిషనరేట్ ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్



కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి సర్కిల్ ఇన్స్ పెక్టర్ సైదులు వాసవి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, అష్టలక్ష్మీ దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ మాద్యం సుధాకర్ గుప్తా, చిలుక ఉపేందర్ రెడ్డి, బంధం దామోదర్ గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్ బచ్చు ప్రభాకర్, కో- కన్వీనర్ వెంపటి కృష్ణమోహన్, గౌరిశెట్టి శ్రీనివాస్, అరుణ్ కుమార్, వనమా సుదర్శన్, గ్రంథి రమేష్, మాలే అనిల్, తమన్నా శ్రీధర్, భరద్వాజ్, దండు రాజు, లగిశెట్టి వినోద్ కుమార్, గౌరీ శంకర్, సత్యనారాయణ, మాలే శ్రీనివాస్, శుభకర్, కృష్ణ మూర్తి, రామ స్వామి, మేఘమాల, భ్రమరాంబ, గోలి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించనున్న ముఖ్యమంత్రి..

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 03:

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం కామారెడ్డి పట్టణంలోని కౌండిన్య కాలనీ, జి ఆర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని



రేపు ముఖ్యమంత్రి ఈ కాలనీలలో పర్యటిస్తారని ముంపు బాధితుల సమస్యలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా తెలుసుకొని వారిని ఆదుకొని వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణానికి తక్షణమే నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించనున్నారని తెలిపారు.

## క్విజ్ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి..

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 3:

సంగారెడ్డి ప్రభుత్వ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బైపీసీ చదువుతున్న కృష్ణ, సయ్యద్ అన్వర్ స్టేట్ రాష్ట్ర లెవెల్ క్విజ్ పోటీల లో ప్రథమ బహుమతి సాధించారు.




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆల్ రితం కన్వెన్షన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. తదుపరి పోటీలు బీహార్ లో ఉన్నందున విద్యార్థులు వెళ్లేందుకు ఫ్లైట్ ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క మహా జాతర..

### - హైదరాబాద్ లోని సచివాలయంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం

### - రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03 (భారత శక్తి) : తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.., పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరిఅనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గతం కంటే ఈ సారి చాలా ఘనంగా జరపాలని





పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగ్గా.. మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి... ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పట్టిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమెరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని... అందుకే, మేడారం – ఊరట్టం, మేడారం – కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని... మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్? ప్లాన్?లో మొత్తం రెండు ఫేజ్?లుగా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు.మొత్తం రూ. 236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా – అందులో పలు అంశాలకు కేటాయింపులు..– గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు– గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు– జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు.– భక్తుల అకామిడేషన్? నిమిత్తం రూ. 50 కోట్లు– రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు– మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి బాధ్యత..



హైదరాబాద్, (భారత శక్తి )సెప్టెంబర్ 3 :

భారత ప్రథమ రాష్ట్రపతి భారతరత్న ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణన్ పండితుడి జయంతి సందర్భంగా..

ఈ అనంత సృష్టిలో మనిషి తన ఆశయ సాధనకై చేసే ప్రయత్నాన్ని వృత్తి గా భావించాలి. ఈనాడు వృత్తి, వ్యక్తి వేరువేరనే సంకుచితమైన అర్థాన్ని చెప్పడం అంత మంచిది కాదు. ఈ రెండింటికి అవినాభావ సంబంధము ఏర్పడాలి. అన్ని వృత్తులలో అధ్యాపక వృత్తి గొప్పదని పెద్దలంటూ ఉంటారు. వృత్తి ప్రాముఖ్యతను బట్టి దాని గొప్పదనం తెలుస్తుంది. అయితే అన్ని వృత్తులలో ఉపాధ్యాయుడి(గురువు) బాధ్యత ఎంతో ఉన్నది. ఈ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి బాధ్యతను గురించి తెలుసుకుందాం!

విద్యను బోధించే వ్యక్తిని అధ్యాపకుడు అంటారు. ఈ అధ్యాపకుడు అనే పదానికి ఎన్నో పర్యాయపదాలు ఉన్నాయి. అవి: ఉపాధ్యాయుడు, గురువు, ఒజ్జ, దేశీకుడు, బడిపంతులు అనేవి సమానార్థాలు కలిగినవి. గురువు యొక్క ప్రతిపదార్థాన్ని బాగా ఆలోచిస్తే ఆధ్యాత్మిక వాదులు "అజ్ఞానమనే తిమిరాన్ని పారద్రోలేవాడు గురువు." అంటూ, నిర్వచనం చెప్పారు. ఇంకాస్త ముందుకు చూస్తే అతన్ని "గురుస్సాక్షాత్ పరబ్రహ్మ" అన్నారు. మానవుడు తన జీవన మార్గాన్ని విద్యతో సుగమం చేసుకొని లక్ష్యాన్ని చేరుకుంటాడు.

ఉపాధ్యాయుడు అంటేనే సంచార గ్రంథాలయం..

విద్య అంటే అ, ఆ, ఇ, ఈ లతో ప్రారంభమవుతుందని అనుకోవడం పెద్ద భ్రమే అవుతుంది. విద్య అనురాగముతో కూడిన అమ్మ చూపుతో, శభాష్ అనెడి తండ్రి తల ఊపుతో, అనుంగు సోదరి అల్లారు ముద్దుతో, తమ్ముని తాల్మితో, హరిత పుష్ప శోభితో, హస్త కమలములతో, పర్వత సానువుతో, పచ్చిక బయళ్ళతో, కోయిల కలికి పాటతో, మధుపముల మంజుల ధ్వనితో, మందమారుత మందార వృక్షఛ్ఛాయా విహారములతో, క్షమా శౌర్య గాథా కథన కంఠ మాధుర్యముతో, మధురమయ భావముతో, సచ్చిదానంద స్వరూప సాక్షాత్కారముతో, విద్య వెలసిల్లుతుంది. కాబట్టి పాండిత్యము కన్నా విచక్షణా జ్ఞానమే చాలా అవసరమై యున్నది. అటువంటి విచక్షణా జ్ఞానమును కలిగించువాడే ఉపాధ్యాయుడు. అటువంటి బోధన ఒక పవిత్ర ఆదర్శవంతమైన ధర్మకార్యము. ఉపాధ్యాయుడు విశ్వవిద్యాలయమునందు పఠించాడా? లేదా? అని చూడడం కన్నా.. అతడు ఒక జంగమరూపమైన విశ్వవిద్యాలయం అని భావించాల్సి ఉంటుంది. జన్మకు కారణభూతుడైన తండ్రి కంటే జ్ఞానవంతమైన మధురమైన జీవితమునకు కారణభూతుడైన గురుడే గురుడు. అతడే నిత్యవంద్యుడు. లోకవంద్యుడు. అందుకే మన ఋషులు గురువును (ఉపాధ్యాయుడిని) "ఆచార్య దేవో భవ!" అని పరమోన్నత స్థానము నందు కూర్చోబెట్టినారు.

ఉపాధ్యాయుడికి ఉండవలసిన లక్షణాలు..

ఈ అనంత విశ్వమే ఒక పాఠశాల. జీవిత పర్యంతం మనిషి పొందే ఆత్మానుభూతే విద్య. అందుకే మనవారు "అజరామవత్ ప్రాజ్ఞ విద్యామర్థంచ సాధయేత్" అన్నారు. రాబర్ట్ సన్ అను విద్యావంతుడు "ఇన్స్ ట్రక్షన్ ఎండ్ ఇన్ ద స్కూల్ రూమ్. బట్ ఎడ్యుకేషన్ ఎండ్ ఓన్లీ విత్ లైఫ్." అన్నాడు. కాబట్టి ఈ సృష్టికి హేతుభూతుడగు భగవంతుని గూర్చి బోధించేవాడే ఉపాధ్యాయుడు. "కుంభినీదవు చెప్పేటి గురుడు గురుడు ." అన్నాడు శ్రీమన్మహా భాగవతంలో పోతన మహాకవి. అటువంటి సర్వశక్తిమంతుడైన గురువు (ఉపాధ్యాయుడు) తన వృత్తిని "జన్మ జన్మల తపః ఫలితంగా" భావించాలి. నిష్ణాతుడైన ఉపాధ్యాయుడి దగ్గర పఠించే శిష్యుడు చక్కగా రాణించగలుగుతాడు. అతనికి ఉండవలసిన సుగుణాలను తెలుసుకుందాం. మన శరీరానికి ద్వాదశ(12) లక్షణాలు ఉన్న విధంగానే ఉపాధ్యాయునికి ద్వాదశ (12)లక్షణాలు ఉండాలి. 1) యమము, 2) అభినివేషము, 3) ఆర్ద్రత, 4) జీవిత నిర్వహణము నందు సంశోధనా పద్ధతి, 5) వృత్తి ధర్మము, 6) చాతుర్యము, 7) ధర్మ బుద్ధి (ధర్మ ప్రకోపము),8) మానసిక స్వాతంత్ర్యం, 9) నిష్కాపట్యము, 10) నెమ్మదిగా ఉండుట, 11) సహనము, 12) సమయస్ఫూర్తి.

ఉపాధ్యాయుడు దైవాంశ సంభూతుడు..

ఇటువంటి ద్వాదశ లక్షణ సమన్వితుడైన ఉపాధ్యాయుడు అతని వ్యక్తిత్వాన్ని గూర్చి ఆలోచించగా అతడు సర్వదా శిరోధార్యుడే కాగలడు. ఉపాధ్యాయుడి బోధ లేనిదే ఉన్నత స్థితి కలుగదు. గురువు లేని విద్య గుడ్డి విద్య అన్నారు పెద్దలు. ఆధ్యాత్మికత దృష్ట్యా ఆలోచించినా గురువు జీవిత మార్గదర్శకుడు. ఇటువంటి లక్షణాలతో ఉన్న ఉపాధ్యాయుడి వ్యక్తిత్వము రూపము ఆనాటిది. అందుకే సమర్థులైన పురుష సింహాలను తయారు చేసుకోగలిగాడు. ప్రజా బాహుళ్యమునందు ఆనాటి ఉపాధ్యాయుడు పరిపాలనా విధానమునకు సలహాదారుడు. పేరోలగమునందు ఆసీనుడైన ప్రభువు సైతము గురువు కబురంపగానే పరిగెత్తుకు రాగలిగాడు. బృహస్పతి, వాల్మీకి, వశిష్టుడు, విశ్వామిత్రుడు, శుకశౌనకాది మహామునులు అందరూ లోక ప్రసిద్ధులైన గురువులు వారందరూ దైవాంశ సంభూతులు. గురువు స్థానానికే వన్నె తెచ్చినవారు. చక్కని ఆచార్యులు వారు.

ఏ కాలంలోనైనా విద్య ఆయా కాలము యొక్క సమాజం యొక్క అవసరాలను బట్టి దేశకాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పటిష్ఠమైన ఆశయము కలిగి ఉంటుంది. అందువల్ల అటువంటి రూపమే గురువు ధరించి ఉంటాడు. మన పూర్వుల విద్యా దర్శనము జీవన సంశోధనాభివృద్ధి ఆధ్యాత్మిక మార్గము ఆనాటి సమాజానికి తపోనిష్టాగరిష్టతగల దేశికుడు అవసరమై ఉన్నాడు. ఆనాటి ఆచార్యునికి జీవిత భత్యము యొక్క ఆవశ్యకత లేకుండేది. ప్రభువులు, ధనవంతులు భూరి విరాళములను ఇచ్చి గురుకులములను పోషించేవారు ఆనాటి ధనవంతుడు గురుకులమునకు డబ్బు ధారపోయుంటే ఎంతో ఘనతగా భావించేవాడు. శిష్యులు వాడ వాడలా సంచరించి బిక్షలు తెచ్చేవారు. అందువలన ఆనాడు దేశికునకు వృత్తి వ్యామోహాలు లేవు. ఈతి బాధలు అసలు దరి చేరివే కావు.

విద్య ద్వారానే సమగ్ర మనో వికాసము..

కాల ప్రవాహంలో అనేకమార్పులు సహజమే కదా! ఆనాటి విద్యా ధర్మము ఆధ్యాత్మికమైన వృష్టి రూపము. ఆనాటి గురు శిష్య సమ్మేళనము అనురాగ రహితము. పరస్పరం ఘర్షణలకు తావుండేది. మానవ సంబంధాలు కూడా తక్కువగానే కనిపించేవి. ఆనాటి విద్యలో సమర్థులైన నాయకులు తయారయ్యే వారు. కానీ పరిపుష్టి గల సమాజము కాదు. కానీ రాను రాను విద్యా లక్ష్య ము మారుతూ వచ్చింది. ఆ వెంటనే ఉపాధ్యాయుడు కూడా మారుతూ వచ్చాడు. ఈనాటి ఉపాధ్యాయుడు బృహత్తరమైన సమాజమును నిర్మించవలసిన అవసరం ఉంది. కులవిద్య ఈనాడు జాతివిద్యగా రూపొంది జాతి విద్య అంతర్జాతీయతాక్రమ వికాసానికి దారి తీయాలి. దాని ఆశయము విశ్వ మానవ సంక్షేమము లేక సంక్షేమ రాజ్యా దర్శాలుగా ఉండాలి. అప్పుడే సమాజ సంక్షేమం రాజ్యసంక్షేమం నెరవేరుతాయి. ఈనాటి ఉపాధ్యాయుడు జాతి నిర్మాత అనే విశాలమైన అర్థమును కలిగి ఉన్నాడు. అందుకే ఈనాటి ఉపాధ్యాయుడు తనకు తెలిసింది మాత్రమే బోధించేవాడు కాదు. తెలియకపోతే తెలుసుకొని బోధించవలసిన అవసరం ఉంది. ధర్మ పరిపాలన ఆత్మ అభ్యున్నతికే కానీ పరుల ఉద్ధరణకు కాదు. వృత్తి ధర్మాన్ని మరిస్తే ఒక్కొక్కసారి ఆత్మ పరిజ్ఞానం కూడా నశిస్తుంది. ఈనాటి ఉపాధ్యాయుడు ధర్మచ్యుతుడుగా మారడానికి ఎంత మాత్రమూ వీలు లేదు. నేటి పిల్లలు జీవన కుసుమాలు. కేవలం అలంకారం కోసం ప్రదర్శనగా ఉంచే పూలు కారు. జాతి జీవనమనే మహా వృక్షానికి వికసించిన పుష్పాలు వారు. దేశానికి పరిపుష్టిని ఇచ్చే ఫలాలుగా పరిణమించే పుష్పాలు. తోటమాలి ఫల వృక్షాలను ఎంత జాగ్రత్తగా పెంచుతాడో సమాజ జీవితాన్ని కూడా ఉపాధ్యాయుడు అంతే జాగ్రత్తగా పోషించాలి. తోటమాలి పాత్రను పోషించాలి ఉపాధ్యాయుడు. అప్పుడే ఈ సమాజంలో పిల్లలు వికసించిన కుసుమాలై ఫల పుష్పాలతో జీవితాలు ఫలవంతం చేసుకుంటారు సమాజానికి ఆదర్శనీయులవుతారు. సంఘానికి శక్తి స్వరూపులుగా రూపొందగలుగుతారు.

నైతికతకు నిలువెత్తు నిదర్శనం ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణన్..

ఇంతటి అమోఘ కృషికి సంకేతము ఉపాధ్యాయుడు. అతని మూర్తిమత్వము జాతికి ఆదర్శప్రాయము. నిరక్షరాస్యత ఈనాడు ఉండడానికి తావులేదు. ఈనాడు మనిషికి ఎన్నికల విధానము నవ సమాజ నిర్మాణం వికేంద్రీకరణ విధానము వాటి విలువలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఏర్పడింది. ప్రాతిపదిక విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలి. సమాజం నాగరికత స్థాయిని అందుకోగలగాలి. దేశంలో సమగ్ర ప్రగతి జరగాలంటే యావత్ దేశము దేశికుని విలువను గ్రహించాలి. గ్రహించే స్థాయిని ఉపాధ్యాయుడు కూడా కలిగి ఉండాలి. ఆ ప్రతిపత్తి కోసం భారత ప్రభుత్వం ఉపాధ్యాయుల సదస్సులను ఏర్పాటు చేసింది. ఈనాడే రాధాకృష్ణ పండితుని జన్మదినం కూడా. ఆచార్య రాధాకృష్ణులు భారత దేశపు సనాతన సనూతన విశిష్టత నొందిన జంగమరూపమైన విశ్వవిద్యాలయం వారు. ఒకానొకప్పుడు వారు దేశికులు. ఒకనాడు దేశానికి అధ్యక్షులు ఇది దేశకుల పాలిట మహద్భాగ్యమే అని చెప్పక తప్పదు. సలహాదారుడైన ఆచార్యుడే పరిపాలన అధ్యక్షుడు అవ్వటం నిజంగా భారతదేశానికి స్వర్ణ యుగమే! భారతీయుల జీవితాల్లో అమృత ఘడియలే! అని చెప్పక తప్పదు. ఈనాడు ఉపాధ్యాయుల ఎడ జరుగుతున్న నిర్దాక్షిణ్యత చెప్పనలవి కాకుండా ఉంది. పరిపాలనా యంత్రాంగం ఉపాధ్యాయుడిని కీలుబొమ్మగా భావించి ఎన్నో తగని విధులలో నియమించి ఉపాధ్యాయుని గౌరవానికి భంగం కలిగించడమే కాక ఉపాధ్యాయుడిని కీలుబొమ్మగా భావించడం దేశ భవిష్యత్తుకు ఎంతో ప్రమాదకరమైనది.



విద్యారంగంలోని లోపాలను సరిదిద్దాలి..

విద్యారంగంలో చాలా లోపాలు కనిపిస్తున్నాయి జాతీయ జీవన రంగాలలో అసంతృప్తికరంగా సాగుతున్నది విద్యా రంగమొకటి. ఉపాధ్యాయుని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచటం, సాంఘిక ప్రతిపత్తిని పెంచటం ముఖ్యంగా మెరుగు పరచవలసినవి. ఉపాధ్యాయులు నాగరికతకే పునాదులు వేసే బాధ్యత గలవారు. గురువుల పట్ల భక్తి కలిగి ఉండాలనే ప్రాచీన సంప్రదాయం రాను రాను పటాపంచలై పోతుంది. పాశ్చాత్య భాషల పట్ల, సంస్కృతుల పట్ల ఫ్యాషన్ పేరుతో వ్యామోహాలను పెంచుకొని, స్వభాషలకు, స్వ సంస్కృతికి విఘాతం కల్పించడం పరిపాటి అయిపోయింది. ఇతర వృత్తులలో జీతాలు హెచ్చుగా ఉండటం వల్ల యువకులు ఉపాధ్యాయ వృత్తికి వైజ్ఞానిక పరిశోధనా రంగానికి మొగ్గు చూపటం లేదు. అందుకు ప్రభుత్వం బాగా ఆలోచించాలి. విద్యారంగానికి ప్రభుత్వం ఇతోధికమైన పెట్టుబడులు పెట్టాలి. ఆ పెట్టుబడలు ఏమీ వ్యర్థం కాదు. ఈ వాస్తవికతను ఎవ్వరూ కాదనలేరు. ఇలా ఉపేక్షించిన ఎడల జాతీయ జీవన రంగానికి పెను వినాశనం కలుగక మానదు. ఉపాధ్యాయుడు తెచ్చే మార్పు మనం చూసే సినిమాలో మార్పులా కనపడాలని భావించరాదు. ఆశించరాదు. ఉపాధ్యాయుడు తెచ్చే మార్పు ఒక తరం వరకు కనిపించదేమో! కానీ అతని శక్తి తరతరాలు జాతిని నడిపిస్తుంది. ఈ విషయాలను ప్రభుత్వాలు ప్రజలు గమనించాలి. ఉపాధ్యాయుడి నిరాశ "పెంచిన పూల చెట్టు పూల నివ్వక ముళ్ళతో గుచ్చితే ఎలా ఉంటుందో ఉపాధ్యాయుడి నిరాశ కూడా జాతికి అదే విధంగా పరిణమిస్తుంది. ఈ విషయాలను ఌలందరూ గమనించాలి.

ఆచార్య రాధాకృష్ణ పండితునకు అక్షరాంజలి ఘటిస్తూ..

సాహిత్య కళా విభూషణ

మహాకవి దాశరథి పురస్కార గ్రహీత

చౌడూరి నరసింహారావు

## ఘనంగా గణనాధునికి పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి..



ఎల్బీనగర్,( భారత శక్తి) సెప్టెంబర్ 3 :

ఆటోనగర్ మెకానికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద మన్సురాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షులు కోశాధికారి సత్యనారాయణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మా ఇల్లు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ..

సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 3:

వాసవి మా ఇల్లు అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఏ జె సి మాధురి, సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని విద్యార్థులు వాసవి మా ఇల్లు సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని వ్యవస్థాపకులు తుపాకీ అనంత కిషన్ ఆధ్వర్యంలో టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అడిషనల్ కలెక్టర్ మాధురి ఆవిష్కరించారు. మాతల్లిదండ్రులు కీ, శే: తోపాజి పద్మావతి ఈశ్వరయ్య జ్ఞాపకార్థం సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తోపాజి అనంత కిషన్ తెలిపారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మహనీయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన తోపాజీ అనంత కిషన్ ధన్యుడు అని అన్నారు. కళాశాలలోని విద్యార్థులు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని అన్నారు. మహిళలందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ అధికారి గోవిందరాం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత,వాసవి మా ఇల్లు కార్యదర్శి



పుల్లూరి ప్రకాష్, సహ కార్యదర్శి తోపాజి హరీష్, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు గోపాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వాసవి మహాసంస్థాన్ కోశాధికారి, మల్లేశం, కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చు లింగం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంఘం, అధ్యక్షుడు, కళింగ కృష్ణ కుమార్, బివిఎం పాఠశాలలా అధినేత, లింగ గౌడ్, శ్రీహరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

2 %ాఁ్ఖుఎ్ష్ర్రఎవత్ం

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి,( భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 3:

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలసి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ తో కూడిన వినతి పత్రం అందజేశారు.నియోజవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో ప్రజలు ,రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.మొత్తం 20 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఎమ్మెల్యేకి 40 శాంతం మంజూరు నిమిత్తం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ప్రకారం , ఎమ్మెల్యే ద్వారా పంపిన లబ్ధిదారుల ప్రతిపాదనలకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి సూచించిన ఎండర్స్ మెంట్ లేఖను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు అందజేశారు.వెంటనే తగు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపినారు.మున్సిపాలిటీలలో టి యు ఎఫ్ ఐ డి సి కింద మంజూరు అయినా పనులు వేగవంతంగా చేపట్టుటకు కోరినారు.రెండు మున్సిపాలిటీల్లో మొన్న కురిసిన వర్షాలకు అధిత మొత్తంలో రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టు దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న వాటిని గుర్తించి వెంటనే పనులు చెప్పుటకు అంచనాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.నీ


## చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి..



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 02 ( భారత శక్తి ) :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా పంటలు, ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగిందని ,చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి నిర్మల్ జిల్లాలో వరద నష్టాన్ని వివరించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, మంచిర్యాల్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలలో విస్తృతంగా పంట నష్టం, ఆస్తి నష్టం జరిగింది. వరద నీరు పలు గ్రామాల్లో ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%వరదల కారణంగా రైతులు కష్టాల్లో ఉన్నారని, పంటలు పూర్తిగా మునిగిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని, పలు గ్రామాల్లో ప్రజలు ఇళ్లను వదిలి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాల్సి వచ్చిందని, ప్రజలకు ప్రభుత్వం నుండి తక్షణ సాయం అందించాలని వివరించారు.ప్రత్యేకంగా నష్టపోయిన పత్తిరైతు పంటను సక్రమంగా అంచనా వేయించి, నీట మునిగిన పంటలకు సరైన లెక్కలు వేసి, వారికి తగిన నష్టపరిహారం త్వరగా చెల్లించాల్సిందిగా చీఫ్ సెక్రటరీని విన్నవించారు.అదే విధంగా వరదల్లో ఆస్తి నష్టం జరిగిన వారికి కూడా తగిన సాయం అందించాలని కోరారు.ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలలో భారీ మొత్తంలో నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ రంగం పెద్ద మొత్తంలో నష్టపోయిందని పేర్కొన్నారు.సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్మల్ జిల్లా రైతులకు అండగా ఉండాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కోరారు.ఆయన వెంట పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,లోక భూమారెడ్డి, శ్యాం నాయక్, ఆయిర నారాయణరెడ్డిలు తదితరులు ఉన్నారు

.

# 120 దేశాల్లో SSMB 29'..
# కెన్యా మంత్రిని కలిసిన రాజమౌళి టీమ్



మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి ( తెరకెక్కిస్తున్న చిత్రం SSMB29' (వర్కింగ్ టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు.

"రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది" అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు.

అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి.

# కాలేజీ రోజులు గుర్తొచ్చాయి



"ఒక మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో నాకు చిన్నప్పటి స్నేహితుడైన సంగీత దర్శకుడు సింజిత్ ఈ కథ గురించి చెప్పి ఒకసారి విను అన్నారు. ఆ తర్వాత దర్శకుడు సాయిమార్తాండ్ ఈ కథ వినిపించారు. వింటున్నప్పుడే నా కాలేజ్ డేస్ గుర్తొచ్చాయి. ఇందులోని ప్రతి పాత్రనీ చాలా బాగా డిజైన్ చేశారు. నా తొలి చిత్రం భావోద్వేగాలే ప్రధానంగా సాగుతుంది. ఇది మాత్రం హాస్యం ప్రధానంగా, సరదా ప్రేమకథతో సాగుతుంది. నేను కాత్యాయని అనే అమ్మాయిగా కనిపిస్తా. ఆ పాత్రలో ప్రేక్షకులు తమని తాము చూసుకుంటారు. నా జీవితానికి దగ్గరైన పాత్ర కావడంతో చాలా సహజంగా నటించా".


"ఒక సినిమాని థియేటర్ వరకూ వెళ్లి చూడాలంటే అందులో ఆసక్తికరమైన కంటెంట్ ఉండాలి. అలా కంటెంట్ ఉన్న సినిమానే చేయాలని యేడాది సమయం తీసుకుని 'లిటిల్‌హార్ట్స్' ఎంచుకున్నా. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే అంశాలున్న చిత్రమిది" అన్నారు శివానీ నాగారం. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక ఈమె. ఇటీవల 'లిటిల్‌హార్ట్స్' సినిమాలో నటించింది. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ పతాకంపై ఆదిత్య హాసన్ నిర్మాతగా రూపొందిన చిత్రమిది. సాయిమార్తాండ్ దర్శకుడు. బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా శివానీ మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది.

"ఒక మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో నాకు చిన్నప్పటి స్నేహితుడైన సంగీత దర్శకుడు సింజిత్ ఈ కథ గురించి చెప్పి ఒకసారి విను అన్నారు. ఆ తర్వాత దర్శకుడు సాయిమార్తాండ్ ఈ కథ వినిపించారు. వింటున్నప్పుడే నా కాలేజ్ డేస్ గుర్తొచ్చాయి. ఇందులోని ప్రతి పాత్రనీ చాలా బాగా డిజైన్ చేశారు. నా తొలి చిత్రం భావోద్వేగాలే ప్రధానంగా సాగుతుంది. ఇది మాత్రం హాస్యం ప్రధానంగా, సరదా ప్రేమకథతో సాగుతుంది. నేను కాత్యాయని అనే అమ్మాయిగా కనిపిస్తా. ఆ పాత్రలో ప్రేక్షకులు తమని తాము చూసుకుంటారు. నా జీవితానికి దగ్గరైన పాత్ర కావడంతో చాలా సహజంగా నటించా".

"కళాశాలలో నేను యావరేజ్ స్టూడెంట్‌నే. ఇందులో కాత్యాయని కూడా అంతే. సహ విద్యార్థులైన అఖిల్, కాత్యాయనికీ మధ్య సాగే ప్రేమకథ ఈ సినిమాలో కీలకం. చదువుకునేటప్పుడు చేసిన పనులన్నీ ఈ సినిమాలో కనిపిస్తుంటాయి. మేం అప్పట్లో ఇలా ఉండేవాళ్లం కదా అనుకుంటూ పాత రోజుల్లోకి వెళతారు. నేను చదువుకున్నది బాలికల పాఠశాల, కళాశాలల్లోనే. అబ్బాయిలతో మాట్లాడే అవకాశం ఉండేది కాదు. నాకైతే ఈ సినిమా సాగినన్ని రోజులూ ఓ సమ్మర్ క్యాంప్‌లో గడుపుతున్న అనుభూతి కలిగింది. మౌళి తనూజ్ సహా ఇందులోని నటులంతా ఒకే వయసువాళ్లమే కావడంతో స్నేహితుల్లా కలిసిపోయి నటించాం. రాజీవ్ కనకాల, అనిత చౌదరి, కాంచి, సత్యకృష్ణన్... వీళ్లంతా మమ్మల్ని ప్రోత్సహిస్తూ మాతో కలిసిపోయారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తుండడంతో ఈ సినిమా మరో స్థాయికి వెళ్లింది. ఓవర్సీస్‌లోనూ ఈ సినిమా విడుదలవుతోంది".

"మంచి కథల్లో నటించాలనే ఆలోచన తప్ప, ఇతర ప్రణాళికలేమీ నాకు ఉండవు. థియేటర్, ఓటీటీ అనే తేడాలు కూడా లేవు. తదుపరి సుహాస్‌తో కలిసి 'హే భగవాన్' అనే సినిమా చేస్తున్నా. కడుపుబ్బా నవ్వించే చిత్రం అది. ఇది కాకుండా మరో రెండు చిత్రాలు ఒప్పుకున్నా".

# అన్నిటినీ మిస్ అవుతున్నా.. త్వరలోనే మీ ముందుకు వస్తా: ఇలియానా



'దేవదాసు' చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఇలియానా. ఆ తర్వాత అగ్ర కథానాయకుల సరసన నటించి దక్షిణాదిలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. తాను వెండితెరను మిస్ అవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తల్లిగా సమయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే మళ్లీ అలరిస్తానని అన్నారు.

"నా ఇద్దరు కుమారుల సంరక్షణ చూసుకుంటూ బిజీగా ఉన్నాను. మళ్లీ సినిమాల్లో కనిపించేందుకు తొందరపడడం లేదు.. కానీ, మరోసారి అలరించడానికి అయితే సిద్ధంగానే ఉన్నాను. అభిమానులు నన్ను ఎంత మిస్ అవుతున్నారో అర్థం చేసుకోగలను. నటనంటే నాకెంతో) ఇష్టం. తెరపై కనిపించడం, భిన్నమైన పాత్రలు పోషించడం, సెట్లో ఉండే సందడి, అద్భుతమైన వ్యక్తులతో కలిసి పనిచేయడం అన్నిటినీ మిస్ అవుతున్నా. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్పవారితో వర్క్ చేసే అవకాశం రావడం నా అదృష్టం. మరోసారి ఇండస్ట్రీకి వచ్చి అందరినీ అలరించాలనుంది. కానీ, నా పిల్లల బాధ్యతకు నేను అధిక ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నాను. అందుకే కొన్ని రోజులు ఆగాక మీ ముందుకువస్తా. కానీ, అది ఎప్పుడనే విషయం మాత్రం ఇప్పుడే చెప్పలేను"

"ఏ పని చేసినా దానికి నేను పూర్తిగా న్యాయం చేస్తాను. దానిపై పూర్తిగా దృష్టిపెడతాను. తిరిగి వచ్చే ముందు మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా నన్ను తిరిగి సిద్ధం చేసుకోవాలి. దానికోసం కొంత సమయం పడుతుంది" అని అన్నారు. దీంతో ఇలియానా మళ్లీ తెరపై కనిపించడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

'దేవదాస్'తో 2006లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఇలియానా.. ఆ తర్వాత ప్రభాస్, పవన్‌కల్యాణ్, అల్లు అర్జున్ వంటి స్టార్స్‌తో కలిసి అలరించారు. కొంతకాలంగా టాలీవుడ్‌కు దూరంగా ఉంటున్నారు. ఈ అమ్మడు తెలుగు తెరపై చివరిసారి 2018లో రవితేజ హీరోగా నటించిన 'అమర్ అక్బర్ ఆంటోనీ' లో నటించారు. ఆ తర్వాత బాలీవుడ్‌లో పలు సినిమాలు చేశారు.



# ఈ సినిమా చూస్తున్నంతసేపు ఫోన్ కూడా పట్టుకోరు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్

'కిష్కింధపురి' చిత్రంతో భయపెట్టేందుకు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని కౌశిక్ పెగల్లపాటి తెరకెక్కించారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. ఈ చిత్రం సెప్టెంబరు 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా టీమ్ సినిమాకు సంబంధించిన విషయాలు పంచుకుంది.

"ప్రేక్షకులు థియేటర్‌లకు రావడం లేదని చాలా మంది అనుకుంటున్నారు. కానీ, మంచి సినిమా అయితే జనాలు కచ్చితంగా థియేటర్‌కు వస్తారు. అది నేను నమ్ముతాను. మా కిష్కంధపురి అలాంటి చిత్రమే. ఈ సినిమా చూసేటప్పుడు మీకు ఫోన్ కూడా చూడాలనిపించదు. అంత థ్రిల్లింగ్‌గా ఉంటుంది" అని సాయి శ్రీనివాస్ తెలిపారు.

"నాకు హారర్ సినిమాలంటే చాలా ఇష్టం. ఇన్నేళ్ల కెరీర్‌లో ఈ జానర్‌లో చేసే అవకాశం రాలేదు. ఈ చిత్రం డబ్బింగ్ కోసం కౌశిక్ నన్ను చాలా కష్టపెట్టారు. అవుట్‌పుట్ బాగా వచ్చింది. ఇందులో భాగమైనందుకు ఆనందంగా ఉంది. సాయి శ్రీనివాస్‌తో కలిసి రెండో సారి నటించాను. కొన్ని సినిమాలకు నటీనటులు మాత్రమే ముఖ్యం.. కానీ, ఇలాంటి చిత్రాలకు టీమ్ అంతా ముఖ్యమే" అని అనుపమ పరమేశ్వరన్ అన్నారు.

'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్ అప్‌డేట్ ఇస్తారా?

నిర్మాత సాహు గారపాటి: వెంకటేశ్ అక్టోబర్ నుంచి జాయిన్ అవుతారు. సెప్టెంబర్ 5 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభమవుతుంది.

మీరు అసౌకర్యంగా కనిపిస్తున్నారేంటి?

అనుపమ: జ్వరం వచ్చింది. మన సినిమా కదా.. ప్రమోట్ చేయాలని వచ్చాను.

గ్లామర్ పాత్ర కాకుండా.. దెయ్యంలా కనిపించడం ఎలా అనిపించింది?

అనుపమ: దర్శకుడు చెప్పినప్పుడు చాలా ఆసక్తిగా అనిపించింది. ఎప్పటి నుంచో ఇలాంటి పాత్ర కోసం ఎదురుచూస్తున్నాను.



# భారీ ఉపశమనం టీమ్ ఇండియా ఆటగాళ్లకు బ్రాంకో టెస్టులేనట్లే...

భారత క్రికెటర్లకు అద్భుతమైన న్యూస్. అయితే, ఇది అధికారికంగా కాదు కానీ.. పలు నివేదికల ప్రకారం టీమ్ఇండియా ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు నుంచి ఉపశమనం లభించినట్లు వార్తలు వస్తున్నాయి. మొన్నటివరకు యోయో టెస్టుతోపాటు బ్రాంకో టెస్టులోనూ పాస్ కావాల్సిందేనని పట్టుబట్టిన బీసీసీఐ ఇప్పుడు కాస్త వెనకడుగు వేసింది. రగ్బీ ఆటగాళ్ల కోసం అమల్లో ఉన్న ఇలాంటి విధానాన్ని మన క్రికెటర్లకు ఆపాదించడం సరైంది కాదనే విమర్శలూ వచ్చాయి. సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మను బయటకు పంపేందుకే ఇలాంటి టెస్టును తీసుకొచ్చారంటూ కామెంట్లూ వినిపించాయి. దీంతో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుందని సమాచారం. ఎప్పట్లాగే ఫిట్‌నెస్ టెస్టులను నిర్వహించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

"ఆసియా కప్ కోసం భారత జట్టు నాలుగో తేదీ ఉదయం దుబాయ్‌కు బయల్దేరనుంది. ప్లేయర్లు అందరూ అక్కడే కలుసుకుంటారు. ఐసీసీ అకాడమీలో 5వ తేదీన తొలి ప్రాక్టీస్ సెషన్ జరగనుంది. ఒకవేళ అప్పటికీ మేనేజ్‌మెంట్, స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ బ్రాంకో టెస్టుతోనే ఫిట్‌నెస్ అంచనా వేయాలని భావిస్తే దుబాయ్‌లోనే నిర్వహించే అవకాశం లేకపోలేదు. అయితే, బ్రాంకో టెస్టుపై ఇప్పటికే వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో దాన్ని అమలు చేయకపోవచ్చు" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

మారిపోతూనే ఉంటాయి: సోహమ్ దేశాయ్

ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు సంబంధించి అంచనా వేయడానికి కాలంతోపాటు విధానాలూ మారుతుంటాయని స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ మాజీ కోచ్ సోహమ్ దేశాయ్ వెల్లడించారు. ఈ టెస్టులేవీ జట్టు ఎంపికకు ప్రమాణం కాదని స్పష్టంచేశారు. "విరాట్ కోహ్లి - రవిశాస్త్రి సమయంలో శంకర్ బసు మార్గదర్శకంలో 2019 వరల్డ్ కప్ కోసం ఫిట్‌నెస్ లెవల్‌ను తీసుకొచ్చారు. అందరి ఆమోదంతోనే అమలు చేశారు. ప్రతిఒక్క క్రికెటర్ ఇదే విధానంలో ఫిట్‌నెస్ నిరూపించుకొని వరల్డ్ కప్‌లో ఆడించారు. ఆ తర్వాత యోయో టెస్టు ఫిట్‌నెస్‌ను అంచనా వేయడానికి విరివిగా వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం మూడుసార్లు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఇది జట్టు సెలక్షన్‌కు ప్రామాణికం కాదు. ఇదంతా ఆటగాళ్ల ఫిట్‌నెస్ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవడానికే మాత్రమే" అని సోహమ్ తెలిపారు.

# యూఎస్ ఓపెన్ 2025...

## తొలిసారి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌కు యుకీ బాంబ్రీ



భారత టెన్నిస్ ఆటగాడు యుకీ బాంబ్రీ తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. డబుల్స్‌లో తన సహచరుడు మైకెల్ వెనుస్‌తో కలిసి యుకీ యూఎస్ ఓపెన్ బరిలోకి దిగాడు. వీరిద్దరికి 14వ సీడ్ దక్కింది. అయితే, ప్రీక్వార్టర్స్‌లో నాలుగో సీడ్ జోడీ కెవిన్ క్రావిట్జ్ - టీమ్ పూయిట్జ్‌పై 6-4, 6-4 తేడాతో యుకీ జోడీ విజయం సాధించింది. దాదాపు గంటన్నరపాటు జరిగిన పోరులో పైచేయి సాధించారు. క్వార్టర్స్‌లో క్రొయేషియాకు చెందిన నికోలా మెక్టిక్ - అమెరికా ప్లేయర్ రాజీవ్‌రామ్‌తో యుకీ - మైకెల్ తలపడనున్నారు.

ఇప్పటివరకు.. 33 ఏళ్ల యుకీ బాంబ్రీ ఇప్పటివరకు సింగిల్స్‌లో ఒక్కసారి కూడా గ్రాండ్‌స్లామ్‌ల్లో తొలి రౌండ్‌ను కూడా అధిగమించలేదు. కానీ, డబుల్స్‌లో కాస్త ఫర్వాలేదు. ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో మూడో రౌండ్ వరకూ చేరాడు. ఇప్పుడు మొదటిసారిగా క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. నాలుగో సీడ్‌కే షాక్ ఇచ్చిన యుకీ జోడీ క్వార్టర్స్‌లో 11వ జోడీని ఎదుర్కోవడం పెద్ద కష్టమేం కాదు. మరో రెండు మ్యాచుల్లో విజయం సాధిస్తేనే ఫైనల్‌కు చేరుకొనే అవకాశం ఉంది. జూనియర్ యూఎస్ ఓపెన్‌లో..జూనియర్ యూఎస్ ఓపెన్‌లో భారత ప్లేయర్లకు చుక్కెదురైంది. ఈసారి ఆరుగురు బరిలోకి దిగగా.. అందరూ తమ పోరాటాన్ని ముగించారు. అయితే, భారీ అంచనాలు ఉన్న మాయా రాజేశ్వరన్ రేవతి చివరివరకూ పోరాడినా సెకండ్ సీడ్ హన్నా చేతిలో ఓటమి తప్పలేదు. దాదాపు 2 గంటల 2 నిమిషాల పాటు మ్యాచ్ జరిగింది.



# ఆ రోజు మీడియా కంటే ముందు కోహ్లితో మాట్లాడాల్సింది: రాబిన్ ఉతప్ప

విరాట్ కోహ్లి నాయకత్వంలో టీమ్ఇండియా ఒకే ఒక్క వన్డే ప్రపంచకప్‌లో తలపడింది. సెమీస్‌కే పరిమితమైంది. కానీ, జట్టు ఎంపిక సమయంలోనే తీవ్రస్థాయిలో వివాదాస్పదం అయింది. తెలుగు ఆటగాడు అంబటి రాయుడిని ఎంపిక చేయకుండా విజయ్ శంకర్‌ను తీసుకోవడంతో విమర్శలు వచ్చాయి. అప్పుడు చీఫ్ సెలక్టర్ ఎంఎస్కే ప్రసాద్ మన తెలుగు మాజీ క్రికెటరే కావడం గమనార్హం. అప్పుడు జట్టు ఎంపికపై రాబిన్ ఉతప్ప విమర్శలు చేస్తూ విరాట్ కోహ్లి కెప్టెన్సీ పైనా కామెంట్లు చేశాడు. అయితే, తాను అలా పబ్లిక్‌గా విమర్శించకముందే విరాట్‌తో మాట్లాడి ఉంటే బాగుండేదని తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉతప్ప వెల్లడించాడు. అప్పుడేమన్నాడు? ఇప్పుడు ఎందుకు సంజాయిషీ ఇచ్చుకున్నాడో చూద్దాం.

"నేను అప్పుడు జరిపిన సంభాషణ సారాంశం కేవలం విరాట్ కోహ్లి గురించి కాదు. అక్కడ నా అభిప్రాయాలను మాత్రమే చెప్పా. నన్ను ఆ ఇంటర్వ్యూలో ఓ ప్రశ్న అడిగారు. ఆ సమయంలో విరాట్ భావం ఏంటో నాకు తెలియదు. కానీ, నేను ఏవి నిజమని నమ్మానో వాటిని తెలియజేశా. ఆ తర్వాత విరాట్‌తో నా అనుబంధం, స్నేహం తీవ్రంగా ప్రభావితమైంది. కానీ, దానినుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. ఆ ఇంటర్వ్యూలో మాట్లాడక ముందు కోహ్లితో సంభాషించి ఉంటే బాగుండేది. నేను ఏది నమ్మానో అదే అతడితో చెప్పాల్సింది. నేనెప్పుడూ విరాట్‌తో నాకు ఎదురైన అనుభవాల గురించి మాట్లాడలేదు. అతడి నాయకత్వంలో నాకు దగ్గరైన వ్యక్తికి ఎదురైన పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడా. నాయకత్వం గురించి కూడా కాదు. నాయకత్వ శైలి గురించే మాట్లాడా. ఒక్కొక్కరి స్టైల్ ఒక్కోలా ఉంటుంది. వారి అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. మనం గౌరవించాల్సిందే. జాతీయ మీడియాలో మాట్లాడే ముందు కోహ్లితో చర్చించి ఉంటే మా రిలేషన్ బాగుండేదేమో. ఈ ఘటన నుంచి నేను నేర్చుకొన్న విషయమదే" అని ఉతప్ప వ్యాఖ్యానించాడు.

అప్పుడు ఏమన్నాడంటే?

"విరాట్ కోహ్లికి ఎవరైనా నచ్చకపోతే వారిని పక్కన పెట్టేస్తాడు. అందుకు అంబటి రాయుడు వ్యవహారమే ఉదాహరణ. ఒక్కసారి వద్దు అనుకుంటే ఇక అంతే. ప్రతిఒక్కరికీ ఒక్కోలా ప్రాధామ్యాలు ఉంటాయి. వాటిని నేను అంగీకరిస్తా. కానీ, అద్భుతంగా ఆడే ప్లేయర్‌కు తలుపులు మూసేస్తే ఎలా? అప్పటికే అతడు వరల్డ్ కప్ జెర్సీలు, కిట్‌బ్యాట్ అంతా సిద్ధం చేసుకున్నాడు. అలాంటప్పుడు తాను ఇక వరల్డ్ కప్ కోసం వెళ్తాననే అనుకొంటాడు. కానీ, నువ్వు తీసుకోకుండా పక్కన పెట్టావు. ఇది సమంజసంగా లేదు. యువరాజ్ సింగ్ వ్యవహారంలోనూ ఇలాంటి తీరే. అప్పుడు యువీ క్యాన్సర్‌తో పోరాడి వచ్చాడు. రెండు వరల్డ్ కప్‌లను గెలిపించిన క్రికెటర్. అలాంటి వ్యక్తికి కూడా ఫిట్‌నెస్ టెస్టుల నుంచి మినహాయింపు ఇవ్వకపోతే ఎలా? నువ్వు కూడా అతడి కష్టాలను ప్రత్యక్షంగా చూశావు? సారథి అయ్యాక అదే స్థాయిని కొనసాగించలేదు. ఇవన్నీ నేను గమనించే మాట్లాడుతున్నా.

# దులీప్ ట్రోఫీలో స్టార్లు..

## ఈసారైనా సెలక్టర్లు కరుణించేనా?



దేశవాళీ క్రికెట్‌కు బీసీసీఐ ప్రాధాన్యత ఇస్తుంది. ఆటగాళ్లూ ఇక్కడ రాణించి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని చూస్తారు. కానీ, అభిమానులు మాత్రం ఈ మ్యాచులపై పెద్దగా ఆసక్తి చూపించేవారు కాదు. అంతా దేశవాళీ ప్లేయర్లే ఉంటారనేది వారి వాదన. అయితే, ఈసారి దులీప్ ట్రోఫీ ప్రత్యేకంగా నిలవడం ఖాయం. టీమ్ఇండియాలోని స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగడమే అందుక్కారణం. ఇక్కడ ఒక్కొక్కరిది ఒక్కో లక్ష్యం. అయితేనేం ఫ్యాన్స్‌కు మాత్రం క్రికెట్ మజా రావడం పక్కా.. ఇంతకీ ఎవరెవరు ఆడుతున్నారో ఓ లుక్కేద్దాం..


ఆసియా కప్ కోసం గురువారం ఉదయమే భారత స్క్వాడ్ దుబాయ్‌కు వెళ్లనుంది. అక్కడికి 15 మంది మాత్రమే వెళ్తారు. స్టాండ్‌బై ఆటగాళ్లు మాత్రం వెళ్లడం లేదు. అలాగే జాతీయ జట్టులోకి పునారగమనం చేయాలని భావిస్తోన్న ప్లేయర్లూ ఈసారి దులీప్ ట్రోఫీకి సిద్ధమయ్యారు. యశస్వి జైస్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్.. ఇలాంటి ప్లేయర్లు దులీప్ ట్రోఫీలో ఆడనున్నారు. శ్రేయస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, రజత్ పటీదార్ (ఇప్పటికే ఆడాడు), దీపక్ చాహర్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్.. ఇలా జాతీయ క్రికెటర్లు రంగంలోకి దిగారు.

వీరి ఆశలు ఇవీ..

జాతీయ జట్టులోకి రావాలని బలంగా కోరుకుంటున్న శ్రేయస్ అయ్యర్ కూడా తన సత్తా ఏంటో బీసీసీఐ పెద్దలకు చూపించాలని ఎదురుచూస్తున్నాడు. అందుకు ఇదే సరైన వేదిక ఇదేననేది అతడి భావన. పంజాబ్ కింగ్స్ తరపున గత ఐపీఎల్ సీజన్‌లో భారీగా పరుగులు చేసినా అతడిని ఆసియా కప్‌లోకి తీసుకోలేదు. ఇప్పుడు మరోసారి రాణించి సెలక్టర్లను ఆకర్షించాలని చూస్తున్నాడు. మరోవైపు శార్దూల్ ఠాకూర్ తన ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. శార్దూల్ నాయకత్వంలోనే వెస్ట్‌జోన్ సారథి ఆడనుండటం గమనార్హం. టెస్టుల్లోకి రావాలని ఎదురు చూస్తోన్న సర్ఫరాజ్ ఖాన్ ఈసారి ఛాన్స్‌ను మిస్ కావద్దని బలంగా కోరుకుంటున్నాడు. భారత్ తరపున అన్ని ఫార్మాట్లలోనూ ఆడగలిగే సత్తా ఉన్న రుతురాజ్ గైక్వాడ్ కూడా ఇక్కడ హాట్ టాపిక్. వీరంతా రాణిస్తే తప్పకుండా బీసీసీఐ సెలక్టర్లు దృష్టి పెట్టాల్సిందే. జాతీయ జట్టులోకి తీసుకొనేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందే.

షెడ్యూల్ ఇదీ..

బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు చెందిన మైదానాల్లో రెండు మ్యాచులు జరుగుతాయి. సౌత్ జోన్‌తో నార్త్ జోన్, వెస్ట్ జోన్‌తో సెంట్రల్ జోన్ తలపడతాయి. గురువారం నుంచి ఆదివారం వరకు జరిగే ఈ పోరు ప్రతి రోజు ఉదయం 9.30 గంటలకు మొదలు కానుంది. ఈ మ్యాచులకు లైవ్ స్ట్రీమింగ్ లేదు. ఇందులో గెలిచిన జట్టు సెప్టెంబర్ 11 నుంచి మొదలయ్యే ఫైనల్‌లో టైటిల్ కోసం బరిలోకి దిగుతాయి. తుది పోరును ప్రత్యక్షప్రసారం చేసేందుకు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది.



# ఒసాకా.. తడాఖా

మెరుపు సర్వీసులు, బలమైన ఫోర్‌హ్యాండ్ షాట్లు.. దూకుడైన ఆటతో 2018-2021 మధ్య కాలంలో తన ముద్ర వేసింది ఒసాకా. అనిశ్చితికి మారుపేరైన మహిళల టెన్నిస్‌లో నాలుగేళ్లలో నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు ఖాతాలో వేసుకుంది. 2018 యుఎస్ ఓపెన్ ఫైనల్లో తన ఆరాధ్య తార సెరెనా విలియమ్స్‌ను ఓడించడం ద్వారా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టింది ఒసాకా. 2019లో ఆస్ట్రేలియన్ ఓపెన్లో విజేతగా నిలిచింది. 2020లో యుఎస్ ఓపెన్, 2021లో ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను నెగ్గింది. సెరెనా తర్వాత ఇక మహిళల సర్క్యూట్‌ను ఏలేది ఇమేనేమో అని టెన్నిస్ పండితులు అంచనా వేశారు. కానీ సీన్ మారిపోయింది. ఆ సీజన్లోనే ఆమె తడబాటు మొదలైంది. 2021లో ఆస్ట్రేలియన్ ఓపెన్ తప్ప వేరే టైటిళ్లు దక్కలేదు. యుఎస్ ఓపెన్లో మూడో రౌండ్, ఫ్రెంచ్ ఓపెన్లో రెండో రౌండ్లోనే వెనుదిరిగింది. గాయంతో వింబుల్డన్‌కు గైర్హాజరైంది. 2022లో పరిస్థితి మరింత క్షీణించింది. ఒసాకా ఒక్క గ్రాండ్‌స్లామ్ కూడా గెలవలేకపోయింది. కనీసం ప్రిక్వార్టర్స్ కూడా చేరలేకపోయింది. ఆ తర్వాత కుమార్తె జన్మించడంతో టెన్నిస్‌కు దూరమైపోయింది. కాన్పు సమయంలో క్లిష్టమైన శస్త్ర చికిత్స జరగడంతో శారీరకంగా బలహీనమైపోయింది.

# ఆ ఇద్దరే ఓపెనర్లు.. సంజు శాంసన్ మూడో స్థానంలో బెస్ట్: కైఫ్

ఆసియా కప్‌లో భారత కూర్పుపై ఇప్పుడు పెద్ద చర్చే సాగుతోంది. అభిషేక్ శర్మకు జోడీగా ఎవరిని ఓపెనింగ్‌కు పంపిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే సంజు శాంసన్, శుభ్‌మన్ గిల్ ఆ ప్లేస్ కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ మాత్రం సంజును మూడోస్థానంలో ఆడించాలని సూచించాడు. ఇప్పటికే అక్కడ తిలక్ వర్మ ఉన్నప్పటికీ.. సంజునే బెస్ట్ ఆప్షన్ అంటూ విశ్లేషించాడు.

"అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌లో ఓపెనింగ్ చేయాలి. ఇక మూడో స్థానం కోసం.. యువ ప్లేయర్ తిలక్ వర్మ కొంతకాలం వేచి చూడాలి. అక్కడ సంజుశాంసన్ అయితే బెటర్. అతడి అనుభవం ఇన్నింగ్స్ నిర్మాణంలో అక్కరకొస్తుంది. ఐపీఎల్‌లోనూ సంజు వన్‌డౌన్‌లో ఆడుతున్నాడు. వరల్డ్ కప్ కూడా ఎంతో దూరం లేదు. ఆరు నెలల్లోనే రానుంది. ఇప్పట్నుంచే జట్టును సన్నద్ధం చేయాల్సిఉంది. ఐపీఎల్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టగలిగే టాప్ 10 బ్యాటర్లలో సంజు ఉంటాడు. రషీద్ ఖాన్ వంటి మిస్టరీ స్పిన్నర్‌ను ఎదుర్కోవాలంటే సంజునే బెస్ట్. ఇప్పుడున్న ఆసియా కప్ జట్టులో సంజునే సీనియర్ బ్యాటర్. 2015లో అరంగేట్రం చేసిన అతడు గత టీ20 ప్రపంచకప్ జట్టులోనూ సభ్యుడే. అతడికి ఎప్పుడు అవకాశం వచ్చినా



నిరూపించుకొనేందుకు సిద్ధంగా ఉంటాడు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్‌లోనూ అద్భుత ఫామ్‌తో పరుగులు రాబడుతున్నాడు" అని కైఫ్ వ్యాఖ్యానించాడు. అయితే, ఓపెనర్‌గా దూకుడుగా ఆడే అతడిని మేనేజ్‌మెంట్ మారుస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే వన్‌డౌన్‌లో తిలక్ వర్మ కూడా మంచి ఇన్నింగ్స్‌లే ఆడాడు.

సంజును ఆర్‌ఆర్ వదిలేస్తుందా?

రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవి నుంచి రాహుల్ ద్రవిడ్ వెళ్లిపోవడంతో ఇప్పుడు సంజుశాంసన్ భవితవ్యం ఏటో తెలియడం లేదు. ఇప్పటికే సంజు ఆర్‌ఆర్‌ను వదిలేస్తాడంటూ వార్తలు వచ్చినా.. అవేవీ అధికారికంగా ధ్రువీకరణ కాలేదు. ఇప్పుడు మరోసారి వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. మినీ వేలానికి ముందే రాజస్థాన్ సంజును వదిలేయడం ఖాయమని తెలుస్తోంది. మరోవైపు యశస్వి జైస్వాల్ లేదా రియాన్ పరాగ్‌లో ఒకరికి సారథ్య బాధ్యతలు అప్పగించే యోచన చేస్తున్నట్లు సమాచారం. గత సీజన్‌లో తమ జట్టు ఆటతీరుపై మేనేజ్‌మెంట్ తీవ్ర అసహనంతో ఉందని.. అందుకే కోచ్ - కెప్టెన్ మార్పు చేసే అవకాశాలు ఎక్కువని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి.

# జీఎస్టీ కౌన్సిల్ కీలక భేటీ.. ఏవి చౌక? ఏవి ప్రియం?

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** పండగ సీజన్ సమీపిస్తున్న వేళ వినియోగదారులకు, వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈరోజు జరుగుతున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్లపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ గతంలో చెప్పినట్లుగా, ఈసారి 'దీపావళి గిఫ్ట్' రూపంలో పన్నుల తగ్గింపు ఉండవచ్చని మార్కెట్ వర్గాల్లో బలమైన అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఉన్న 5, 12, 18, 28 శాతం అనే నాలుగు అంచెల పన్ను విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేవలం రెండు శ్లాబులతో కూడిన సరళమైన విధానాన్ని తీసుకురావడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. వస్తువులు, సేవలను 'మెరిట్', 'స్టాండర్డ్' అనే రెండు కేటగిరీలుగా విభజించి, తదనుగుణంగా కొత్త పన్ను రేట్లను నిర్ణయించే అవకాశం ఉంది. ఈ మార్పుల వల్ల సామాన్యులు వాడే పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయి.

**ఏవి చౌక కానున్నాయి?**

తాజా ప్రతిపాదనల ప్రకారం, 1200సీసీ లోపు చిన్న కార్లు, 350సీసీ లోపు మోటార్‌సైకిళ్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించవచ్చు. సబ్బులు, షాంపూలు, నూనెలు వంటి నిత్యావసరాలు 18 శాతం నుంచి 5 శాతం శ్లాబులోకి మారవచ్చు. పన్నీర్, ఐస్‌క్రీమ్, పండ్ల రసాలు, హోటల్ గదులు, సినిమా టికెట్లపై కూడా పన్ను భారం తగ్గనుంది. క్యాన్సర్ మందులపై జీఎస్టీని పూర్తిగా మినహాయించే అవకాశం ఉంది.

**ఏవి ప్రియం కానున్నాయి?**

అయితే, కొన్ని వస్తువులు, సేవల ధరలు పెరిగే సూచనలు కూడా ఉన్నాయి. రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షల మధ్య ధర ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. రూ. 2,500 కంటే ఎక్కువ విలువైన దుస్తులు కూడా ప్రియం కానున్నాయి. మరోవైపు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలా, లగ్జరీ ఆటోమొబైల్స్ వంటి వాటిపై 40 శాతం 'సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 50,000 కోట్ల ఆదాయం తగ్గినా, దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రావచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ కు కవిత రాజీనామా..

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కేసీఆర్ తనయ కవిత సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు తన నిర్ణయాన్ని వెలువరించారు. తన రాజీనామా లేఖలను మీడియా ముఖంగా చూపించారు. ఇదే సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావుపై ఆమె నిప్పులు చెరిగారు. హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు. రేవంత్, హరీశ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢిల్లీకి వెళ్లారని... ఆ ప్రయాణంలో రేవంత్ కాళ్లను హరీశ్ పట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రయాణం తర్వాత హరీశ్ పూర్తిగా మారిపోయారని... రేవంత్ కు లొంగిపోయారని, ఆ తర్వాతే కుట్రలకు తెరలేచిందని తెలిపారు. నాశనం చేయడమే హరీశ్ రావు పని అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీసి పార్టీని చేజిక్కించుకునే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. సంతోష్ రావు చేసిన పనుల వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు వచ్చిందని కవిత అన్నారు. కూరలో ఉప్పు, చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదని... బబుల్ షూటర్ అని విమర్శించారు. ఆయనే సమస్యను సృష్టించి, ఆ సమస్యను ఆయనే పరిష్కరించినట్టు బిల్డప్ ఇస్తారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కూడా ఎప్పుడూ కేసీఆర్, కేటీఆర్ లనే టార్గెట్ చేస్తారని... హరీశ్ రావును ఒక్క మాట కూడా అనరని అన్నారు.

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకునేందుకు టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ. 25,000గా ప్రకటించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించేందుకు రైతులు ఉపయోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని తుమ్మల కోరారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు, పీఎండీడీకేవై పథకంలో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను చేర్చాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ జిల్లాలను పథకంలో చేర్చడం ద్వారా అక్కడి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు.

## అద్భుతమైన పార్టీ టీడీపీ.. అలాంటి పార్టీని దెబ్బతీశారు!

### : రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో మనుగడ సాగించలేదని, పూర్తిగా కనుమరుగవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ విషయంలో కేసీఆర్ అనుసరించిన వైఖరే బీఆర్ఎస్ పతనానికి కారణమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. "తెలుగుదేశం పార్టీ ఒక అద్భుతమైన పార్టీ. ఎందరికో అవకాశాలు కల్పించిన పార్టీ. కొందరు చేసిన కుట్రల వల్ల ఆ పార్టీ ఈ రోజు తెలంగాణలో సమస్యలు ఎదుర్కొంటోంది. ఇన్ని దుర్మార్గాలకు పాల్పడిన మీరు (కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) ఇక ఎలా మనుగడ సాగిస్తారు? ప్రకృతి ధర్మం అనేది ఉంటుంది. అది మిమ్మల్ని శిక్షిస్తుంది" అని అన్నారు. ఒకప్పుడు ఏ పార్టీని బతకనీయకుండా, ఎవరూ రాజకీయం చేయకూడదని అక్రమ కేసులు పెట్టిన వారు ఇప్పుడు వారిలో వారే తన్నుకు చస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. వారిని ఎవరూ కొట్టాల్సిన అవసరం లేదని, వారే ఒకరినొకరు కొట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. విపరీతంగా అవినీతి సొమ్ము పోగుబడటంతో, పంపకాల విషయంలో కుటుంబ పంచాయతీ బయటపడిందని ఆయన అన్నారు.

## అమెరికాకు మాంద్యం ముప్పు: ఆర్థిక నిపుణుడి హెచ్చరిక!

**అమెరికా, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అమెరికా మాంద్యం అంచున ఉందని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ 'మూడీస్' చీఫ్ ఎకనమిస్ట్ మార్క్ జాండి హెచ్చరించారు. గతంలో 2008 నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసిన ఆర్థికవేత్తలలో ఒకరైన జాండి తాజా విశ్లేషణ ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వివిధ రాష్ట్రాల ఆర్థిక గణాంకాలను పరిశీలించిన మీదట ఈ నిర్ధారణకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అమెరికా జీడీపీలో దాదాపు మూడో వంతు వాటా ఉన్న రాష్ట్రాలు ఇప్పటికే మాంద్యంలో ఉన్నాయని లేదా ఆ ప్రమాదంలోకి జారుకునే అంచున ఉన్నాయని జాండి తన విశ్లేషణలో పేర్కొన్నారు. మరో మూడో వంతు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి నిలకడగా ఉండగా, మిగిలినవి మాత్రమే వృద్ధి బాటలో ఉన్నాయని ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ మాంద్యం ప్రభావం సామాన్య అమెరికన్లపై రెండు విధాలుగా పడుతుందని ఆయన ఓ ఇంటర్వ్యూలో వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పాటు, ఆహారం, వస్తువులు, రవాణా వంటి రంగాల్లో ఉద్యోగాలకు ముప్పు తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం 2.7 శాతంగా ఉన్న వార్షిక ద్రవ్యోల్బణం రేటు వచ్చే ఏడాది నాటికి 3 శాతం దాటి, 4 శాతానికి చేరువయ్యే ప్రమాదం ఉందని జాండి అంచనా వేశారు. "ధరలు ఇప్పటికే పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రజలు పట్టించుకోకుండా ఉండలేని స్థాయిలో ఈ పెరుగుదల ఉంటుంది. ప్రతిరోజూ కొనే వస్తువుల్లోనే వారికి ఈ తేడా స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆయన అన్నారు. వినియోగదారుల వ్యయం, ఉద్యోగాల గణాంకాలు, తయారీ రంగం పనితీరు వంటి కీలక అంశాలు ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా పయనిస్తోందనడానికి సంకేతాలని తెలిపారు. అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు, హౌసింగ్ మార్కెట్‌లో కొనసాగుతున్న సమస్యలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోతల కారణంగా ముఖ్యంగా వాషింగ్టన్ డీసీ పరిసర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని జాండి తెలిపారు. వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిసిసిపీ, కాన్సాస్, మసాచుసెట్స్ వంటి రాష్ట్రాలు మాంద్యం ప్రమాదంలో ఉన్నాయని ఆయన విశ్లేషణలో తేలింది. అయితే, దేశ జీడీపీలో ఐదో వంతు వాటా కలిగిన కాలిఫోర్నియా, న్యూయార్క్ వంటి పెద్ద రాష్ట్రాలు నిలకడగా ఉండటం వల్ల జాతీయ ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా కుప్పకూలలేదని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జులై నాటికి అమెరికా వినియోగదారుల వ్యయం గత ఏడాదితో పోలిస్తే ఏమాత్రం పెరగకపోవడం, 200809 సంక్షోభం తర్వాత ఇంతటి బలహీనమైన పరిస్థితిని చూడలేదని ఆయన గుర్తుచేశారు.

## తెలంగాణలో మరో ఉప ఎన్నిక!

# కవిత రాజీనామాతో పొలిటికల్ హీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** తెలంగాణ రాజకీయాల్లో మరో ఉప ఎన్నిక ఊరిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఆ పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేయడంతో త్వరలోనే రాష్ట్రంలో ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక ఖాయం అని తెలుస్తోంది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కవిత బీఆర్ఎస్ లో నెలకొన్న తాజా పరిణామాలతో పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను శాసన మండలి కార్యాలయానికి పంపించారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడారు. దీంతో కవిత రాజీనామా ఆమోదం పొందితే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక అనివార్యంగా మారనుంది.



*** ఓ వైపు జూబ్లీహిల్స్ మరో వైపు లోకల్ బాడీ మధ్యలో ఎమ్మెల్సీ ఖాళీ:**

ప్రస్తుతం రాష్ట్రంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ బై పోల్ తప్పనిసరి అయింది. ఈ మేరకు ఎన్నిక నిర్వహణకు ఈసీ కసరత్తు వేగవంతం చేసింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. సుదీర్ఘ కాలంలో పెండింగ్ లో ఉన్న ఈ ఎన్నికల నిర్వహణ విషయంలో రిజర్వేషన్ అంశం ప్రధాన అడ్డంకిగా మారింది. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే వీలైనంత త్వరగా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని అధికార పక్షం యోచిస్తోంది. ఈ రెండు ఎన్నికల చుట్టు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయం నడుస్తున్న క్రమంలో కవిత రాజీనామా ఎపిసోడ్ పొలిటికల్ గా కాకరేపుతోంది. అయితే కవిత అభ్యర్థనను చైర్మన్ ఆమోదించినా ప్రస్తుతం స్థానిక సంస్థల్లో పాలక మండళ్లు లేనందునా ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి పాలక మండళ్లు కొలువుదీరాకే ఈ బైపోల్ నిర్వహించే అవకాశం ఉంటుంది.

**బిగ్ ఫైట్:**


కవిత పదవి కాలం 2028 జనవరి వరకు ఉంది. ఇంతలో ఆమె రాజీనామా చేయడం స్టేట్ పాలిటిక్స్ లో చర్చగా మారింది. బీఆర్ఎస్ పై పీకల్లోతు ఆగ్రహంతో రగిలిపోతున్న కవిత ఎమ్మెల్సీ స్థానానికి బై ఎలక్షన్ వస్తే ఆమె తిరిగి పోటి చేస్తారా అనేది ఉత్కంఠగా మారింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమైన జూబ్లీహిల్స్ బై పోల్ తన బలం బలం ఏంటో నిరూపించుకునేందుకు కవిత వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక్కడ కవిత నేరుగా బరిలోకి దిగకపోయినా పరోక్షంగా కారు పార్టీని డ్యామేజ్ చేయడం ఖాయం అనే చర్చ జరుగుతోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిజామాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ గెలుపును సైతం నిర్ధారించబోతున్నందునా రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కంటే ముందే స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే ఈ ఎన్నికతో పాటే నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందనే టాక్ కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. మొత్తంగా ఇప్పటికే ఒక ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర రాజకీయ చదరంగం రెడీ అవుతున్న తరుణంలో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బై పోలే వస్తే ప్రధాన పార్టీల మధ్య పొలిటికల్ గేమ్ మరింత రంజుగా మారే ఛాన్స్ కనిపిస్తోంది.

## బీఆర్ఎస్ పార్టీకి కవిత రాజీనామా చేయడంపై స్పందించిన బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేయడంపై కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పందించారు. ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కవిత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ, బర్రెల కొనుగోలు కుంభకోణాలపై సమగ్ర చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ కేసును ఎందుకు అప్పగించడం లేదని ఆయన ప్రశ్నించారు.

## ప్రతీ జర్నలిస్టుకు AI పరిజ్ఞానం తప్పనిసరి

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** హైదరాబాద్‌లోని నాంపల్లి మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో, టూల్స్ & టెక్నిక్స్, వర్క్ షాపును తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్‌కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా AIని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్‌లో సులభతరమైన



పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. AI సాంకేతికతపై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్ ను అందిస్తాయన్నారు.

# కాలుష్యాన్ని కాపాడుతున్న అవినీతి కోట..

- లంచాల ముసుగులో జోగుతున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు..
- ప్రజల ప్రాణాలతో రాక్షస క్రీడ సాగిస్తున్న అధికారులు.
- ఎన్ని విమర్శలు వస్తున్నా పద్ధతి మార్చుకోని దౌర్భాగ్యం..
- ఈ నేలమీద సామాన్యులు జీవించే హక్కును కాలరాస్తున్న దుర్మార్గం..
- పర్యావరణాన్ని చెరబట్టి కాలుష్యాన్ని వ్యాప్తి చేస్తున్న అవినీతి ముష్కరులు..
- గంగలో పోసిన పన్నీరులా మారిపోతున్న పర్యావరణ వేత్తల పోరాటాలు..
- నేలను, నీటిని, గాలిని కూడా కాలుష్య కోరల్లో బంధిస్తున్నా చలించని ప్రభుత్వాలు..
- కాలుష్య కాసారంగా మారిపోతున్న యావత్ తెలంగాణా భూభాగం..
- ఒళ్ళు గగుర్పొడిచే అంశాలను వెలుగులోకి తీసుకుని వస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"

( స్పెషల్ కరస్పాండెంట్ ) :

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి) :** హైదరాబాద్ నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది? కాలుష్యం నియంత్రించాల్సిన బాధ్యత ఎవరిది? - పొల్యూషన్ కంట్రోల్ బోర్డుది.. కానీ ఈ బోర్డు కాలుష్యాన్ని నియంత్రించడం మానేసి, కాలుష్యాన్ని కాపాడే అవినీతి కోటగా మారిపోయిందని ప్రజలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తుండటం తెలుగ్గా తీసుకోదగిన విషయం కాదు..

పరిశ్రమలు పర్యావరణ ప్రమాణాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలి. కానీ లంచం తీసుకున్న వెంటనే రిపోర్టులు "క్లీన్"గా మారిపోతున్నాయి. ఫ్యాక్టరీలు నదులలో విషజలాలు పారబోసినా, గాల్లో విష వాయువులు వెదజల్లినా, పీసీబీ అధికారుల కళ్లకు కట్టిన నోట్ల కట్టల గోడలు వాటిని కనిపించకుండా చేస్తున్నాయి. ప్రజల ఫిర్యాదులు ఫైల్ కట్టలలో మాయం అవుతున్నాయి.

ఇది కేవలం అవినీతి కాదు.. ఇది ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణ భవిష్యత్తును బలితీసుకునే సామూహిక నేరం.





మూసీ నది విషమయ నదిగా మారడం, హుస్సేన్ సాగర్‌లో నురుగుల విషాన్ని కక్కడం, నగర గాలిలో విషతుల్యాలు పెరగడం.. ఇవన్నీ ప్రత్యక్షంగా అవినీతి అనే జాడ్యం నుంచి పుట్టుకొస్తున్నాయి.. ఊపిరి పీల్చుకోవడమే కష్టమయ్యే రోజులు వస్తున్నాయి.

ప్రభుత్వం ఈ అవినీతి వలయంలో కూరుకుపోయిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, "పచ్చని హైదరాబాద్" అనే నినాదం కేవలం ప్రచార పుస్తకాలకే పరిమితం అవుతుంది. కాలుష్య నియంత్రణ బోర్డు నిజంగా కాలుష్యాన్ని నియంత్రించాలంటే.. అన్ని అనుమతులు, రిపోర్టులు పూర్తిగా ఆన్‌లైన్‌లో పారదర్శకంగా ఉండాలి.

స్వతంత్ర పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటుచేయాలి.

అవినీతి చేస్తూ పట్టుబడిన అధికారులను తక్షణమే తొలగించాలి.

లేకపోతే హైదరాబాద్ పర్యావరణం శ్వాస తీసుకోలేని స్థితికి చేరుకుంటుంది. అధికారుల అవినీతికి ప్రజల ఊపిరి బలైపోవడం క్షమించరాని నేరం..

ఒకప్పుడు "పచ్చని ముత్యాల నగరం"గా పేరు గాంచిన ఈ మహానగరం, ఈ రోజుల్లో గాలికి ఊపిరాడని స్థితికి చేరుకుంది. ఆకాశాన్ని తాకే భవనాలు, రాత్రింబవళ్ళు ఉక్కిరిబిక్కిరి చేసే ట్రాఫిక్, నిరంతరం ఉద్గారాలు వెదజల్లే పరిశ్రమలు.. ఇవన్నీ కలిపి నగరాన్ని నెమ్మదిగా విషపూరితం చేస్తున్నాయి. ఈ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన ప్రధాన బాధ్యత పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై ఉంది. కానీ ఆశ్చర్యకరమైన విషమేమిటంటే, ఈ బోర్డు స్వయంగా అవినీతి కర్కోటకంలో చిక్కుకొని, ప్రజల ఆరోగ్యాన్ని బలితీసుకుంటోంది.

కాలుష్యం నియంత్రణ అనే పవిత్ర కర్తవ్యాన్ని పక్కన పెట్టి, అధికారుల గదుల్లో "డబ్బు చలామణి" ప్రధాన పాత్ర పోషిస్తోంది. పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ప్రతి దశలో లంచాలు సర్వసాధారణం. కాలుష్యాన్ని కొలిచే ల్యాబ్ రిపోర్టులు సత్యాన్ని ప్రతిబింబించాలి, కానీ వాస్తవానికి ఇవి లంచాల ప్రతిబింబంగా మారిపోయింది. నిజంగా కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నా "క్లీన్ చిట్" సర్టిఫికెట్ ముద్ర వేయడం బోర్డు సంస్కృతిగా మారింది.

**ఈ అవినీతి మూల్యం చెల్లిస్తున్నది ప్రజలే.**

గాలి నాణ్యత ప్రతి రోజూ దిగజారిపోతోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రమాణాలను మించి ఉన్న కాలుష్య సూచికలు నగరవాసుల ఊపిరితిత్తులను నాశనం చేస్తున్నాయి.

చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ రోగాలు, నీటిమూలం వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యవసాయ భూములు విషతుల్యం అవుతున్నాయి.. జంతువులు, పక్షులు సైతం బలైపోతున్నాయి..

మరీ దారుణమైన విషయం ఏమిటంటే.. కాలుష్య సమస్యలపై ప్రజలు పదేపదే ఫిర్యాదులు చేసినా, అవి ఫైళ్లలో మగ్గిపోతున్నాయి. ఎందుకంటే ఆ ఫైళ్లపై కట్టిన నోట్ల గడ్డలు అధికారుల కళ్లకు, చెవులకు మూతలు వేస్తున్నాయి. ఒకవేళ నిజమైన తనిఖీలు జరిగితే పరిశ్రమల 70శాతం మూసేయాల్సి వస్తుందని నిపుణుల వ్యాఖ్య. కానీ అవినీతి వ్యవస్థ వారిని రక్షిస్తోంది.

ఇక్కడ జరిగేది కేవలం అధికారుల లంచగొండి సంస్కృతి కాదు. ఇది ప్రజల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును బలి తీసుకునే సామూహిక నేరం. రేపటి తరాలు శ్వాస తీసుకోవడానికే ఇబ్బంది పడేలా చేస్తే, ఈ అవినీతికి పాల్పడిన వారు నేరస్థులు కాదా?

ప్రభుత్వం ఈ అవినీతి బోర్డుపై కన్నెర్ర చేయకపోతే, అది కూడా నేరానికి భాగస్వామి అవుతుంది. "పచ్చటి హైదరాబాద్" అనే నినాదం ప్రసంగాల్లో బాగానే వినిపిస్తుంది, కానీ వాస్తవానికి పచ్చదనం కాంక్రీట్ జంగిల్‌లో కనుమరుగైపోతోంది..






కాలుష్యం నియంత్రించాల్సిన బోర్డు స్వయంగా అవినీతికి అడ్డాగా మారితే, నగరం ఊపిరాడని స్థితికి చేరుకోవడం సహజం. ఇప్పుడు మౌనంగా ఉండే సమయం కాదు. ప్రజలు, మీడియా, పౌర సంఘాలు కలసి బలమైన ఒత్తిడి తెచ్చి, అవినీతి అధికారులను బయటకు తీయాలి. లేనిపక్షంలో రేపటి హైదరాబాద్ విషగూళ్లలో చిక్కుకున్న శవాల నగరంగా మారిపోవడం తప్పదు.

ఈ వ్యవహారంపై పోరాటం సాగిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " మాతో చేతులు కలపండి ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, కాలుష్యం లేని రాష్ట్రాన్ని నిర్మించుకుందాం..



## హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం.. ఈ నెల 6న సెలవు

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి):** గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న (శనివారం) సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

## కాంగ్రెస్, భాజపా కలిసి భారత రాష్ట్ర సమితిపై కుట్ర చేస్తున్నాయి: కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి) :** ఎర్రవల్లి: కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎర్రవల్లిలో మీడియాతో ఆయన మాట్లాడారు. ''ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని అంటున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్‌సాగర్ వంటివి రోజుకు రెండు నింపొచ్చు. ఆ ప్రయత్నమే కేసీఆర్ చేశారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారు. సీబీఐ అనేది భాజపా జేబు సంస్థ అని రాహుల్‌గాంధీ రోజూ అంటున్నారు. కాంగ్రెస్, భాజపా కలిసి భారత రాష్ట్ర సమితిపై కుట్ర చేస్తున్నాయి''అని కేటీఆర్ విమర్శించారు.

## పార్టీలో ఉన్నప్పుడు వాళ్ల అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?

: కవితకు రఘునందన్ ప్రశ్న

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి) :** రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. నేడు ప్రెస్‌మీట్‌లో కవిత కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. ''జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో



గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బంది పెట్టాలని చూసినట్లు గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు'' అని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు.

## కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం: మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి) :** కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. ''పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం''అని అన్నారు.

## కాళేశ్వరం నివేదికపై స్టేకు హైకోర్టు నో

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (భారత శక్తి) :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ నివేదికను నిలిపివేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నివేదికపై తక్షణమే స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఎస్కే జోషి, ఘోష్ కమిషన్ నివేదిక తన హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా "అసలు కమిషన్ నివేదిక మీకు ఎలా చేరింది?" అని న్యాయస్థానం పిటిషనర్‌ను ప్రశ్నించింది. వాదనలు విన్న అనంతరం, నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.